ఫార్మాకంపెనీకి భూములు కోల్పోతున్న

ప్రతి రైతునూ ఆదుకుంటాం




మేడిపల్లిలో చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

- 25 నుంచి 30వేల ఉద్యోగాలు స్థానికులకే ఇప్పిస్తాం
- కాలుష్యరహిత కంపెనీలు ఏర్పాటు చేస్తున్నాం
- మంత్రి మహేందర్‌రెడ్డి

- వివరాలు 20లో..

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 రంగారెడ్డి

మంగళవారం 29 ఆగస్టు 2017



రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతే కనిపిస్తోంది. వారు ఎప్పటికైనా జైలుకు వెళ్లక తప్పదు. తెలంగాణ వచ్చినా రైతు ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఐటీ కంపెనీలతో బంగారు తెలంగాణ రాదు.. మార్కెట్లలో దళారీ వ్యవస్థను మంత్రులు పెంచిపోషిస్తున్నారు. జిల్లాలో రైతు సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తాం. ఎయిర్‌పోర్ట్‌లో వెజిటబుల్ హాబ్‌ను ఏర్పాటు చేసి ఇక్కడ పండిన పంటలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తాం.

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్

ఎక్కడ చూసినా..

అవినీతే..

అవినీతిపరులు జైలుకు వెళ్లాల్సిందే ● రైతు ఆత్మహత్యలు కొనసాగుతుంటే ప్రశ్నించకుండా ఎలా? ● మార్కెట్లలో దళారీ వ్యవస్థ వెనుక మంత్రులు.. ● ఎయిర్‌పోర్ట్‌లో వెజిటెబుల్ హబ్ ● రైతుల కోసం హెల్ప్‌లైన్ ● బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ ● తుక్కుగూడలో బీజేపీ 'రైతు పంచాయతీ' ప్రారంభం

- వివరాలు 7లో..

ఎయిర్‌పోర్ట్‌లో మళ్లీ..

బంగారం పట్టివేత

- కౌలాలంపూర్ ప్రయాణికుల నుంచి కిలో 505 గ్రాముల ఆభరణాలు స్వాధీనం
- వరుసగా రెండోరోజూ ఘటన..



- వివరాలు 7లో..

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

- సాగునీటి కోసం లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించాలి
- డిండికి సాగునీటిని తరలిస్తే అడ్డుకుంటాం
- సాగునీటి ప్రాజెక్టు ఉద్యమానికి అండగా ఉంటాం..
- షాద్‌నగర్ మహాధర్నాలో అఖిలపక్ష నేతలు



ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న అఖిలపక్ష నాయకులు

పాలమూరు జిల్లాకు నీటి వాటాను కేటాయించాలి

ప్రొఫెసర్ జి. హరగోపాల్ డిమాండ్

6 లో..

జాతీయ పురస్కారానికి మంగళ్‌పల్లి

అంగన్‌వాడీ టీచర్

- 31న కేంద్ర మంత్రి మేనకాగాంధీ చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్న మల్లమ్మ



- వివరాలు 20లో..

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

బస్‌స్టేషన్ల ఆధునికీకరణకు చర్యలు

- ● జిల్లాలో రోజూ 95 వేల కిలోమీటర్లు తిరుగుతున్న బస్సులు
- ● రోజుకు రూ. 28 లక్షల ఆదాయం
- ● ఆర్టీసీ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం
- ● వికారాబాద్ జిల్లా ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ భవానీప్రసాద్



వికారాబాద్ అర్బన్ : జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి బస్‌స్టేషన్ల ఆధునికీకరణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఈ మూడు డిపోల పరిధిలో మొత్తం 269 బస్సులు రోజూ ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర వేస్తున్నాయి. ప్రస్తుతం తాండూరు డిపోకు కొత్తగా నాలుగు ఏసీ బస్సులు కేటాయించగా, అవి తాండూరు నుంచి హైదరాబాద్‌కు నడుస్తున్నాయి. ఆ డిపోలో 7 డీలక్స్ బస్సులు ఉండగా, ఎక్స్‌ప్రెస్ బస్సులు తాండూరు డిపోలో 20, పరిగి డిపోలో 28 ఉన్నాయి. ఈ మూడు డిపోల్లో కలిపి 207 పల్లెవెలుగు బస్సులు తమ గమ్యస్థానాలకు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. తాండూరు డిపోలో 11 ఎక్స్‌ప్రెస్ బస్సులకు బదులుగా కొత్త బస్సులు తీసుకోవడం జరిగింది. ఈ బస్సులు ప్రతిరోజూ 95 వేల కిలోమీటర్లు తిరుగుతూ ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. మూడు డిపోల నుంచి రోజుకు రూ.28 లక్షల వరకు ఆదాయం సమకూరుతోంది. రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా పరిధిలోని డిపోలే లాభాల్లో ముందు వరుసలో ఉన్నాయి. ఈ మూడు డిపోల నుంచి దూర ప్రాంతాలైన గుడివాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, శ్రీశైలం, ఒంగోలు, కుంట తదితర ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. వికారాబాద్ డిపోకు కొత్తగా రెండు ఎక్స్‌ప్రెస్ బస్సుల కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఆ ఎక్స్‌ప్రెస్ బస్సులు రాగానే రోజూ వికారాబాద్ - హైదరాబాద్ మధ్య నడిపిస్తాం. పరిగి నుంచి శ్రీశైలం వరకు కొత్తగా బస్సు నడుపాలనే ప్రతిపాదన ఉంది. రూట్ సర్వే చేసిన తరువాత ఉన్నతాధికారుల నుంచి అనుమతి లభించిన తరువాత శ్రీశైలం క్షేత్రానికి బస్సు నడుపుతాం. పది రోజుల కిందటనే ఒంగోలుకు బస్సు ప్రారంభించాం. ఆశించిన ఆదాయం సమకూరుతుందన్న నమ్మకం ఉంది. రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూరు బస్‌స్టేషన్ ఆవరణలో కొత్తగా నాలుగు ప్లాట్‌ఫారాలు పునరుద్ధరించడం జరిగింది. అదేవిధంగా పరిగి డిపో అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి రూ.20 లక్షలు కేటాయించారు. ఈ నిధులకు మరో రూ. 20 లక్షలు అదనంగా జోడించి ఈ బస్ స్టేషన్ ఆధునికీకరణకు కృషి చేస్తాం. టెండర్ పిలిపించి బస్ స్టేషన్ల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. వికారాబాద్ బస్‌స్టేషన్ ఆధునికీకరణ కోసం కూడా అవసరమైన కృషి చేస్తున్నాం. గత జనవరి నుంచి ఇప్పటి వరకు మూడు డిపోల్లో రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో అయిదు మంది తమ ప్రాణాలు కోల్పోయారు. ఆర్టీసీ కొత్తగా ఆత్మీయ పలకరింపు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రయాణికులతో మాట్లాడే విధానంలో మార్పు రావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రయాణికులను ఆత్మీయంగా పిలిచి బస్సులోకి ఎక్కించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు కండకర్లు, డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆర్టీసీ సిబ్బంది ఆత్మీయ పలకరింపుతో ప్రయాణికులకు సంస్థ మరింత దగ్గరయ్యేందుకు అవకాశం ఉంది. వికారాబాద్ బస్‌స్టేషన్‌లో లైటింగ్ ఉండేలా చూస్తున్నాం. బస్ స్టేషన్ ఆవరణలో ఇటీవల పార్కింగ్‌కు టెండర్ పిలిచి కొత్తగా పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగింది. ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలనేదే ఆర్టీసీ సంకల్పం.

స్వచ్ఛత దిశగా గ్రామాలు

- ● ముమ్మరంగా మరుగు దొడ్ల నిర్మాణాలు
- ● గాంధీ జయంతి నాటికి 100 శాతం పూర్తికి కార్యాచరణ
- ● కోనాపూర్‌లో నూటికి నూరు శాతం పూర్తి

వర్తమానం

ఆమనగల్లు: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో గ్రామాలు స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నాయి. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలలో భాగంగా ప్రజలు ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకుంటున్నారు. అధికారులు ప్రజాచైతన్య కార్యక్రమాలు చేపట్టి చొరవ తీసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు కూడా ఈ విషయంలో అధికారులకు తగిన సూచనలు చేస్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్, నిర్మల్ భారత్ అభియాన్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అడిగిన వారందరికి మరుగుదొడ్లు ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ.12 వేలు ఆర్థిక సహాయం అందిస్తుంది. జిల్లాలో ఆమనగల్లు మండలం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల విషయంలో ఆదర్శంగా నిలిచింది.

ఎస్‌బీఎమ్‌లో ఐదు గ్రామాల ఎంపిక

మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొదటి విడతగా 5 గ్రామాలను మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపిక చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 347, స్వచ్ఛ భారత్ మిషన్‌లో 412 చొప్పున ఆయా గ్రామాలలో 759 మరుగుదొడ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు 364 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి



నూటికి నూరు శాతం మరుగు దొడ్లు నిర్మించుకున్న కోనాపూర్ పంచాయతీ



మరుగు దొడ్ల నిర్మాణంతో పరిశుభ్రంగా మారిన అంతర్గత రోడ్డు

చేశారు. మరో 200 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఆయా మరుగు దొడ్ల నిర్మాణాలకు సంబంధించి ఈజీఎస్ ద్వారా రూ.43.68 లక్షలు బిల్లులు చెల్లించారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందక ఇబ్బంది పడుతుండడం గమనించి ప్రత్యేక నిధి నుంచి కలెక్టర్ రఘునందన్ రావు రూ.51.36 లక్షలు విడుదల చేశారు. దాంతో లబ్ధిదారులు నిర్మాణాలు మరింత వేగవంతం చేశారు.

నిర్మాణాలు ఇలా...

వాస్‌దేవ్‌పూర్‌లో 204 మరుగుదొడ్లు మంజూరు చేయగా 196, విఠాయిపల్లిలో 162కు 64, రాంనుంతలలో 93కు 49, సీతారాంనగర్ తండాలో 209కి 156, కోనాపూర్‌లో 91కి 91 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. కోనాపూర్ నూటికి నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టి జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది. వాస్‌దేవ్‌పూర్ గ్రామ పంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణాలకు గిరిజనులు ఆసక్తి చూపడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

ఎప్పటికప్పుడు నిర్మాణాల పరిశీలన..

ఎస్‌బీఎమ్‌లో ఎంపిక చేసిన కోనాపూర్, సీతారామ్‌నగర్ తండా, రాంనుతల, వాస్‌దేవ్‌పూర్, విఠాయిపల్లి గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను ఎంపీడీవో వెంకట్రాములు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పనుల వేగవంతానికి, లక్ష్యాల పూర్తికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్లమ్మ, అలివేలు, శ్వేతానంద్, నంద్యానాయక్, సాలయ్య మరుగుదొడ్ల నిర్మాణం గురించి ఇంటింటికి తిరిగి పనుల వేగవంతానికి కృషి చేస్తున్నారు. గ్రామ కార్యదర్శులు ఉన్నతాధికారుల ఆదేశంతో నూటికి నూరు శాతం నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.

నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి బిల్లులు

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి వెంటనే బిల్లులు చెల్లిస్తున్నారు. అసంపూర్తి పనులకు బిల్లులు చెల్లించడం లేదు. నిర్మాణాలకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తే మిగులు పనులను పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేస్తారన్న భావనతో బిల్లులు చెల్లించడం లేదని ఓ అధికారి తెలిపారు. కాగా నిర్మాణాలకు బిల్లుల చెల్లింపుకు నిధుల కొరత లేదని అధికారులు పేర్కొంటున్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత

స్వచ్ఛభారత్ మిషన్‌లో ఎంపిక చేసిన గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయి. గతంలో ఇళ్లలో మరుగు దొడ్లు లేక గ్రామ, పరిసర ప్రాంతాలలోనే మలమూత్ర విసర్జనలు చేసేది. ప్రభుత్వ ప్రోత్సాహం, ప్రజల చైతన్యంతో ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఇళ్లలోనే నిర్మాణాలు చేపట్టి అక్కడే మలమూత్ర విసర్జన చేస్తుండడంతో స్వచ్ఛత దిశగా మారుమూల గ్రామాలు కూడా అడుగులు వేస్తున్నాయి.



ఎస్‌బీఎమ్‌లో నిర్మించుకున్న మరుగుదొడ్డి

నూరు శాతం నిర్మాణాలు

గాంధీ జయంతికి రాంనుంతల, వాస్‌దేవ్‌పూర్, విఠాయిపల్లి, సీతారాంనగర్, కోనాపూర్‌లలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేశాం.



-వెంకట్రాములు, ఎంపీడీవో

ఇబ్బందులు తప్పాయి

గతంలో మరుగుదొడ్డి లేక తీవ్ర ఇబ్బంది పడేది. ప్రభుత్వాలు అందిస్తున్న చేయూతతో ఇంటింటా మరుగు దొడ్డి నిర్మించుకొని ఇబ్బందులు తొలగించుకున్నారు.



-నర్మద, మహిళా సంఘం అధ్యక్షురాలు

ఇంటింటికి తిరిగి తెలుపుతున్నాం

ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. వారు కూడా నిర్మాణాలకు ముందుకు వస్తున్నారు.



-సాలయ్య, సర్పంచ్

నిర్మాణం పూర్తి చేసుకున్నా..

ప్రభుత్వం అందించిన డబ్బుతో ఇంట్లో మరుగు దొడ్డి నిర్మించుకున్నాను. బిల్లు కూడా రూ.12 వేలు అందింది. ఇప్పుడు ఇబ్బంది తొలగింది.



-భీమమ్మ, లబ్ధిదారు

సాగునీటి కల్పన విషయంలో జిల్లాల మధ్య

ముఖ్యమంత్రి కేసీఆర్ చిచ్చు

- ● కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

ఆమనగల్లు : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుల, సాగునీటి కల్పన విషయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల మధ్య చిచ్చు రేపుతున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుసంధానం చేస్తూ నల్గొండ జిల్లా డిండికి నార్లాపూర్ నుంచి 30 టిఎమ్‌సీల నీటి అక్రమ తరలింపు ద్వారా దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి ,నల్గొండ జిల్లాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆయన మండి పడ్డారు. ముఖ్యమంత్రి కుట్రలు వీడకపోతే ప్రజా తిరుగుబాటు పోరాటాలు, రైతు ఉద్యమాలు తప్పవని వంశీచంద్‌రెడ్డి హెచ్చరించారు. శాసన సభలో ప్రభుత్వ కుయుక్తులు బండారం బయట పెడుతానని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట సోమవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.



మహాధర్నాలో ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి

పింఛన్ బిక్ష కాదు.. ఉపాధ్యాయుల హక్కు

- ● సీపీఎస్‌ను రద్దుచేయాలని జాక్టో డిమాండ్
- ● కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయుల ధర్నా, డీఆర్వోకు వినతి పత్రం అందజేత

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : పింఛన్ బిక్షకాదు ఉపాధ్యాయుల హక్కని ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) స్పష్టం చేసింది. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. డీఆర్వో భవానీశంకర్‌కు వినతి పత్రం సమర్పించారు. నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని జాక్టో నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానంతో నేడు 1.7 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు భవిష్యత్‌పై భరోసా కోల్పోయారని తెలిపారు. పింఛన్ పొందటం ఉద్యోగుల హక్కని పేర్కొన్నారు. ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టి జీవితాలతో చెలగాట ఆడటం ఎంతవరకు సమంజసమన్నారు. శాసన సభలో సీపీఎస్ రద్దు ప్రకటన చేసే వరకు ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జాక్టో స్టీరింగ్ కమిటీ నాయకులు ప్రవీణ్‌కుమాంర్, పరమేశ, చెన్నయ్య, వెంకట్‌రెడ్డి, చేవెళ్ల స్వామి, బషీర్, అనీల్, సుధాకర్, భాస్కర్, బాలకృష్ణ, కిష్టయ్య, చక్రపాణి, రావుల కుమార్, రాజమల్లేష్, కేశవులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సంయుక్త కార్యాచరణ సమితి



ప్రజల సమస్యలను వింటున్న కలెక్టర్ రఘునందన్‌రావు

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించండి

కలెక్టర్ రఘునందన్‌రావు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న చిన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులను 30 రోజుల్లోపే పరిష్కరించాలని అదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించారు? పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయనే విషయాన్ని శాఖల వారీగా సమీక్షించి తెలుసుకున్నారు. ప్రజావాణిలో డీఆర్వో భవాని శంకర్, డీఆర్ డీవో పీడీ ప్రశాంత్‌కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడి మృతి



మృతి చెందిన గోపాల్

శంషాబాద్ రూరల్ : రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన సోమవారం శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మండల పరిధిలోని పాల్మాకుల గ్రామానికి చెందిన నక్క గోపాల్ (58) ఎయిర్‌పోర్టు కాలనీలోని పాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో మదన్‌పల్లి గేటుసమీపంలో షాద్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న స్కార్‌పియో కారు అదుపు తప్పి డివైడర్ ఢీకొని అనంతరం గోపాల్‌ను ఢీకొంది. దీంతో గోపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఎస్సై సురేష్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న టాటాఏసీ ఆటో

శంషాబాద్ : రాళ్లగూడ బస్తీలో టాటా ఏసీ ఆటో అదుపుతప్పి రోడ్డుపక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. టాటాఏసీ ఢీకొనడంతో విద్యుత్ స్తంభం విరిగి పోగా వెనకాలే వస్తున్న మరో ఆటో బ్రేక్ వేయగా బోల్తాపడింది. దీంతో ఆటోలో ఉన్న నలుగురు కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంతో రాళ్లగూడ ప్రాంతంలో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గాయపడిన కార్మికులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపారు.

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ

కేజీబీవీ టీచర్లు, ఉద్యోగుల ధర్నా

10వ పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి

వేసవి సెలవుల్లోనూ వేతనాలు ఇవ్వాలి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్‌రెడ్డి



మాట్లాడుతున్న మాణిక్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

కస్తూర్బా గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.మాణిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ప్లకార్డుల ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరుపై నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.రఘునందన్‌రావుకు సమస్యలను విన్నవించారు. ధర్నాలో భాగంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ, ఏడాదిన్నర కాలంగా వేతనాలు పెంచాలని వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వ పట్టించుకోవటం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేజీబీవీలో టీచర్లు, ఉద్యోగులు రెసిడెన్షియల్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నందునా అదనపు పని భారం పడుతుందని తెలిపారు. కేజీబీవీ టీచర్లు, ఎస్‌వోలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతి సెలవులను మంజూరు చేయాలనీ, వేసవి సెలవుల్లో వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ, వేసవి సెలవులు, వెటర్నరీ సెలువుల్లో కేజీబీవీ టీచర్లు, ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం లేదని, ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని చెప్పుకుంటున్న ప్రభుత్వం కేజీబీవీ టీచర్లు, ఉద్యోగులకు వెటర్నటీ లీవులు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. జిల్లా సగటు ఉత్తీర్ణత కంటే తక్కువగా ఫలితాలు వచ్చాయనే నెపంతో కేజీబీవీ ఎస్‌వోలు, సబ్జెక్టు టీచర్లను రెన్యూవల్ చేయకుండా సుదూర ప్రాంతాలకు బదిలీ చేస్తామని భయాందోళనలకు గురిచేయడం దారుణమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గాలయ్య మాట్లాడుతూ, కేజీబీవీల్లో పనిచేస్తున్న ప్రత్యేకాధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి పదో పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో మహిళా ఉపాధ్యాయులకు వర్తించే సెలవులన్నీ వర్తింపజేయాలనీ, వేసవి సెలవులకు, వెటర్నటీ సెలవులకు పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు మధుసూదనచారి, షాద్‌నగర్, శంకర్‌పల్లి, మొయినాబాద్, కొత్తూరు, కేశంపేట, మాడ్గుల, ఆమనగల్లు, చౌదరిగూడ, చేవెళ్ల, షాబాద్, కందుకూరు, తలకొండపల్లి మండలాల టీచర్లు సౌమ్య, పార్వతి, పారిజాత, పుష్పకుమారి, హరీష, యాదమ్మ, జయశ్రీ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లేపల్లిలో మెగా జాబ్ మేళా

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

హబీబ్‌నగర్ పోలీసుశాఖ-ప్రాంతీయ ఉపాధి కల్పన ఆధ్వర్యంలో నేడు(మంగళవారం) మెగా జాబ్ మేళాను నిర్వహిస్తు న్నారు. అన్వర్ ఉల్ ఉలూం కళాశాల, హైద రాబాద్ మల్లేపల్లిలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాకు పదో తరగతి నుంచి డిగ్రీ, బీటెక్ చదివిన అభ్య ర్థులు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు.

హుక్కా సెంటర్‌పై దాడి.. ఇద్దరిపై కేసు

కొత్తూర్ : ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులో గల జేపీ దర్గాలో నిర్వహిస్తున్న హుక్కా సెంటర్‌పై ఎస్ఐ శ్రీశైలం సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి దాడి జరిపి ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. ఇన్ముల్‌నర్వకు చెందిన సయ్యద్ షకీల్, అబ్దుల్ వాహిద్ దర్గాలో మూడు నెలలుగా హుక్కా సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. సమాచారం మేరకు హుక్కా సెంటర్‌పై దాడి జరిపి ఇరువుర్ని అదుపులోకి తీసుకుని హుక్కాకు సంబంధించిన వస్తువులను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై ఇంత నిర్లక్ష్యమా..!

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి



ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ నాగం జనార్దన్‌రెడ్డి

చౌదరిగూడ : పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించడంలో సీఎం కేసీఆర్ నిర్లక్ష్య ధోరణిని అవలంభించడం సబబుకాదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పద్మారం గ్రామ పంచాయతీ సమీపంలో ప్రాజెక్టు నిర్మించడానికి గుర్తించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అలాగే పద్మారం, లక్ష్మీదేవిపల్లి గ్రామస్థులతో మాట్లాడి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవినీతిపై పోరాడుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిలో మునిగి తేలుతున్నారని ఆయన ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మించడంలో తాత్సారం చేస్తున్నారని, సంవత్సరం గడిచినా నేటి వరకు ప్రాజెక్టు నిర్మించేందుకు టెండర్లు పిలువలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యమ సమయంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించి తీరుతామని, కోటి ఎకరాలకు నీరందిస్తామన్న కేసీఆర్ నేడు ఒక్క ఎకరాకు కూడా నీరు అందించలేకపోతున్నారని ఎద్దేవాచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉన్న ప్రేమ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై లేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు వ్యవహారంలో సుమారు 2 వేల కోట్లు అవినీతి జరిగిందనీ, దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఆధారాలు ఉన్నాయని వెల్లడించారు. అవినీతి జరగలేదని నిరూపిస్తే జైలుకు వెళ్లడానికైనా, చట్టపరంగా చర్యలు తీసుకున్నా తాను సిద్ధమేనని అన్నారు. వారం రోజుల్లో సీఎం కేసీఆర్ ప్రాజెక్టు విషయంలో స్పందించకపోతే న్యాయపరంగా కోర్టుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ప్రాజెక్టు గురించి మాట్లాడకపోవడం విడ్డూరమన్నారు. నేటివరకు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు టెండర్లు పిలవకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మిస్తే షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి పల్లె సస్యశ్యామలం అవుతుందనీ, అలాగే వికారాబాద్ జిల్లా సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ప్రాజెక్టులను నిర్మించే విషయంలో తాత్సారంచేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వంపై నేటి నుంచి పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగూరావు నామోజీ, పాలమూరు జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, రాష్ట్ర విమోచన కమిటీ అధ్యక్షుడు శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నింగిరెడ్డి, రతంగ్ పాండురంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలచారి, నియోజకవర్గ ఇన్‌చార్జి దేపల్లి అశోక్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కోనేరి శ్రీనివాస్, బోయ శంకర్, నాయకులు శేరి విష్ణువర్దన్‌రెడ్డి, కక్కునూరి వెంకటేష్ గుప్త, పాతపల్లి కృష్ణారెడ్డి, నందిగామ వెంకటేష్, శ్రీశైలం, మనోహర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, సత్యానారాయణ, చంద్రశేఖర్, కుర్మయ్య, బుగ్గరాజు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా జగన్‌మోహన్ గుప్త, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని పెద్దమంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి మండల అధ్యక్షుడుగా ఆర్. శ్యాంప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కె. సురేందర్, అసోసియేట్ అధ్యక్షుడుగా ఎస్. శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షులుగా జీ. మంజుల, కార్యదర్శి వై. కృష్ణ, మహిళ కార్యదర్శి జె. హేమలతను ఎన్నుకున్నారు. -మొయినాబాద్

రైతు సంక్షేమం కోసం కృషి

● మంత్రి మహేందర్‌రెడ్డి

చేవెళ్ల రూరల్ : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల మండలంలోని చనువల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు నగరంలో మంత్రి మహేందర్‌రెడ్డి నివాసంలో కలిసి గుడిమాల్కాపూర్ మార్కెట్ యార్డులో అస్పర్ గడ్డి షెడ్ నిర్మించాలని వినతి పత్రం అందించారు. దీంతో మంత్రి మాట్లాడుతూ... రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు కోరినట్లుగానే అస్పర్ గడ్డి అమ్ముకోనేందుకు షెడ్ నిర్మించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిమాల్కాపూర్ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు రమేశ్వర్‌రెడ్డి, రైతులు ప్రభాకర్‌రెడ్డి, జంగం శివానందం, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



రైతులతో మంత్రి మహేందర్‌రెడ్డి



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్ : పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెడుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన పద్మారావు, విఠలయ్యగౌడ్‌కు సీఎం సహాయ నిధి చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనారోగ్యంకు గురై ప్రైవేట్ దవాఖానాల్లో ఫీజులు చెల్లించి చికిత్స పొందిన బాధితులకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురాణం వీరభద్రస్వామి, నాయకులు జయవంత్, నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

'దుకాణ సముదాయాల అవినీతిపై చర్యలు తీసుకోవాలి'

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి పంచాయతీ దుకాణ సముదాయాల అవినీతిపై జిల్లా కలెక్టర్‌తో పాటుగా విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి అవినీతిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు జంగయ్య, సుధీర్ డిమాండు చేశారు. దుకాణ సముదాయాలలోని అవినీతి బాగోతంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈవోఆర్‌డీ నర్సింగ్‌రావుకు సీపీఎం, సీపీఐ నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. రీటెండర్ నిర్వహించి అవినీతి బాగోతానికి తెరదించాలని అధికారులకు హితవుపలికారు. ఎన్నో ఏళ్ల క్రితం తీసుకున్న దుకాణాలకు టెండర్ నిర్వహించక పోవడం, దుకాణదారులు వాటికి అద్దెను రూ.వెయ్యినే చెల్లించడంతో గ్రామ పంచాయతీ ఎంతో నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, సంగమేశ్వర్, అంజయ్య, షాపొద్దీన్, చంద్రయ్య, మైసయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి

● భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి

మొయినాబాద్ : దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు ప్రతిఒక్కరు అండగా ఉండాల్సిన అవసరం ఉందని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బలరాం జయంతిని పురస్కరించుకోని సోమవారం మండల కేంద్రంలో ఉన్న అంజనాదేవి గార్డెన్‌లో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాడిని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగయ్య, ఏవో రాగమ్మ, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్, మండల అధ్యక్షుడు సామ మాదవరెడ్డి, ఉపాధ్యాక్షుడు శ్రీశైలం, ప్రతాప్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, భూపాల్‌రెడ్డి, బస్వరాజ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అంజిరెడ్డి

మన్‌మర్రి ఎంపీటీసీకి అవమానం

షాబాద్ : మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు భూమి పూజ కార్యక్రమానికి మండల పరిధిలోని మన్‌మర్రి, బొడంపహాడ్ ఎంపీటీసీ రాములమ్మకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. బొడంపహాడ్ సర్పంచ్ అరుణ మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు భూమి పూజ కార్యక్రమానికి ఒక గౌరవ ఎంపీటీసీని మరిచారు. ఈ విషయమై ప్రోటోకాల్ పాటించలేదని సోమవారం ఎంపీడీవో పద్మావతికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రాములమ్మ మాట్లాడుతూ.. గతంలో కూడా బొడంపహాడ్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు గ్రామకార్యదర్శికి కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుకు సంబంధించిన కాంట్రాక్టర్, అధికారులపై చర్య తీసుకోవాలన్నారు. ప్రోటోకాల్ విలువను కాపాడాలని అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. సంబంధిత వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

'చెక్‌డ్యామ్‌ను తొలగించాలి'



రామ్‌దేవ్‌తో వాగ్వాదానికి దిగిన గ్రామస్థులు

శంకర్‌పల్లి: పెద్ద చెరువులోకి వర్షం నీరు రాకుండా ఏర్పాటు చేసిన చెక్‌డ్యామ్‌ను వెంటనే తొలగించాలని పొద్దటూరు గ్రామస్థులు డిమాండు చేశారు. పొద్దటూరు గ్రామంలోని రామ్‌దేవ్‌కు చెందిన పొలంలోని చెక్‌డ్యామ్ వద్ద సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. తమ గ్రామంలోని పెద్ద చెరువులోకి నీళ్లు రాకుండా అడ్డంగా చెక్‌డ్యామ్‌ను నిర్మిస్తే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులోకి నీళ్లు వస్తే బోర్లలోకి నీళ్లు వస్తాయని, పంట పొలాలు కళకళలాడుతాయని అన్నారు. చెరువుపైనే తమ బ్రతుకులు ఆధారపడి ఉన్నాయని వాపోయారు. చెక్‌డ్యామ్‌ను ఏర్పాటు చేసిన రాందేవ్‌పై గ్రామస్థులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చెక్‌డ్యామ్‌ను తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్ఐ నర్సింలు, వీఆర్‌తో క్రిష్టకు గ్రామస్థులు విన్నవించారు. గ్రామంలోని కొందరు డబ్బుల కోసం తనను వేధిస్తున్నారని కావాలనే ఈవిషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని పొలం యజమాని రాందేవ్ తెలిపారు. నీటి సంరక్షణలో భాగంగానే చెక్‌డ్యామ్‌ను నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ ఏఈ రామస్వామిని వివరణ కోరగా పెద్ద చెరువులోకి వచ్చే కాలువ అక్కడ ఏమీ లేదని స్వంత పొలంలో చెక్‌డ్యామ్‌ను రాందేవ్ ఏర్పాటు చేసుకున్నాడని తెలిపారు.



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు నెలకొల్పిన గణేషుడు ఘనంగా పూజలు అందుకుంటున్నాడు. ప్రతి రోజు వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భజనలు, కీర్తనలు చేసి కొలుస్తున్నారు. -చేవెళ్ల రూరల్



గణనాథుడు భక్తుల నుంచి విశేష పూజలందుకుంటున్నాడు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఉదయం, సాయంత్రం స్వామి వారికి పూజలు చేస్తున్నారు. పూజల అనంతరం మండపాల వద్ద భక్తులు భజనలు చేస్తున్నారు. మండపాల వద్ద సందడిగా నెలకొంది. -మొయినాబాద్

సాక్షర భారత్ గ్రామ, మండల కో-ఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలి

● కో-ఆర్డినేటర్ భీమయ్య

షాబాద్ : సాక్షరభారత్ గ్రామ, మండల కో-ఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలని మండల కో-ఆర్డినేటర్ భీమయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పద్మావతికి నిరవధిక సమ్మె చేస్తామని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల సమన్వయకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల, కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో నిరవధిక సమ్మెను నేటి నుంచి కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ, మండల కో-ఆర్డినేటర్లు తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు న్యాయం చేయాలి

● వైస్ ఎంపీపీ శివకుమార్

షాబాద్ : 60 ఏళ్లుగా నిజాం నవాబులు కాలం నుంచి పొలాన్ని దున్నుకుని బతుకుతున్న పేదలకు సదరు భూముల పట్టాలు ఇప్పించాలని వైస్ ఎంపీపీ శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నాగర్‌కుంట రైతులు తమకు ఆన్‌లైన్ పహణీలు మంజూరు చేయాలని తహసీల్దార్ అజీజ్‌కు ప్రజాదర్బారులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్‌ఎంపీపీ, గ్రామ సర్పంచ్ శివకుమార్ మాట్లాడుతూ.. సర్వేనెంబరు 98, 99లోని భూమిని సాగు చేసుకుంటున్న దళితులకు, బలహీన వర్గాల వారికి పట్టాలివ్వాలని గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి సదరు తీర్మానాన్ని గ్రామ వీఆర్వో యాదయ్యకు అందించామని తెలిపారు. 10 సంవత్సరాల క్రితమే సదరు భూములను సాగు చేసుకుంటూ కాస్తూలో ఉన్న పేదలకు అప్పటి రెవెన్యూ అధికారులు ధ్రువపత్రాలను అందించినా, ఇప్పటి వరకు పట్టాలు మాత్రం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు.

హామీలను నెరవేర్చాలి

● టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మోయిన్

శంకర్‌పల్లి: ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మోయిన్ డిమాండు చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించినందున శంకర్‌పల్లిలో టీడీపీ, టీఎన్ఎఫ్ నాయకులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీయే విజయం సాధించిందని ఆనందం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ తెలంగాణలో జెండా ఎగురవేయనుందని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుతానని చెప్పి డ్రగ్స్ తెలంగాణగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు అనిల్‌గౌడ్, శ్రీనివాస్, శశికాంత్, రమేష్, గణేష్, శ్రీకాంత్ రెడ్డి, రంజిత్‌రెడ్డి, సర్దార్, భోజిరెడ్డి, తదితరులు ఉన్నారు.



గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. -శంకర్‌పల్లి

జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

కడ్తాల్ : మండల పరిధిలోని రావిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. క్రీడల్లో తలకొండపల్లి, మాడ్గుల, ఆమనగల్లు, కడ్తాల మండలాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీకస్ననాయక్, జోనల్ సెక్రెటరీ రఘుమారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, లింగం, విఠలయ్యగౌడ్, శ్రీశైలం, రమేశ్, సంతోష్, ఖాదర్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపిపి లక్ష్మీదేవి

మొక్కలు నాటి సంరక్షించాలి : ఎంపీపీ లక్ష్మీదేవి

తలకొండపల్లి : హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఉద్యమంగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ లక్ష్మీదేవి కోరారు. తలకొండపల్లి మండలం పెద్దూర్ అవేర్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం హరితహారం కింద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి లక్ష్మీదేవి, ఎంపీడీవో శ్రీనివాసాచార్య హాజరై స్థానికులు, అవేర్ ఆసుపత్రి నిర్వాహకులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ జ్యోతయ్య, ఏపీడీ తిరుపతాచారి, ఎఫ్ఏ జంగయ్య, జేఏ శ్రీను, అవేర్ డైరెక్టర్ వెంకన్నబాబు, ఆసుపత్రి సిబ్బంది లక్ష్మమ్మ, మల్లమ్మ, మల్లేశ్, చంద్రయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

వినాయకుడికి విశేష పూజలు

ఆమనగల్లు : ఆమనగల్లు మండలంలో గణేష్ ఉత్సవాలు కన్నులపండువగా, కొనసాగుతున్నాయి. నాలుగో రోజు సోమవారం పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు వినాయకుడిని పూజలు చేశారు. పలుమండపాల వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతిక, భజన కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. ఆమనగల్లు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమనగల్లు ఎస్ఐలు రామలింగారెడ్డి, సురేశ్‌యాదవ్, జేఏసి మండల నాయకుడు పాపిశెట్టి రాము, విద్యుత్ శాఖ ఏఈ రమేశ్ గౌడ్‌లతో కలిసి సీఐ రవీంద్రప్రసాద్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుండూరి ఝాన్సీశేఖర్, నిర్వాహకులు రేగంటి శ్రీనివాసులు, సింగంపల్లి శ్రీను, పెద్దయ్య, కుమార్, మహేశ్, నరేశ్, సాయి, రేవంత్, సతీష్,పర్వతాలు, అశోక్, రఘు, మల్లేశ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కసిరెడ్డి పూజలు...

ఆమనగల్లులోని ఎస్సీ కాలనీలో మైసమ్మ దేవస్థాన కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి సందర్శించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు నారాయణరెడ్డిని ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎ.శివలింగం, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి,కేశవులు, రాంపాల్, వస్పుల సాయిలు, మల్లేశ్, వగ్గు మహేశ్, భాస్కర్, శ్రీశైలం, మెకానిక్ బాబా, గోల్డ్ రామ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో...

సోమవారం కడ్తాల మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్, సర్పంచ్ టి.వేణుగోపాల్, నాయకులు హన్మనాయక్, భాస్కర్‌రెడ్డి, తులసీరామ్ నాయక్, నర్సింహ, బిక్షపతి, కృష్ణ పాల్గొన్నారు.



ఆమనగల్లులో గణేశుడికి పూజ చేస్తున్న నారాయణరెడ్డి



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఐ



పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి స్వాగతిస్తున్న నారాయణ రెడ్డి

ఉనికి కోసమే విమర్శలు

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు : రాష్ట్రంలో ప్రజావిశ్వాసం కోల్పోయిన విపక్షాలు ఉనికి కోసం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరోపించారు. మనుగడ కోసం ఆయా పార్టీల నాయకులు సాగిస్తున్న అవకాశవాద రాజ కీయ ఎత్తుగడలను ప్రజలు విశ్వసించరన్నారు. హామీల అమలు, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల మండలం మైసిగండి గ్రామ పంచాయతీ పరిధిలోని గాన్గుమర్ల తండాకు చెందిన వంద మంది గిరిజన యువకులు సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల నాటికి రాష్ట్రంలో విపక్షాలు పూర్తిగా తుడిచి పెట్టుకుపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు మోత్యానాయక్, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మద్యానికి దూరంగా ఉండాలి...

కడ్తాల్ : సమాజంలో ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు, మద్యానికి దూరంగా ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కడ్తాల మండలం కొండ్రిగానిబోడు తండాలో గుడుంబా విక్రయాల నిర్మూలనతో ఉపాధి కోల్పోయిన విజయకు ప్రభుత్వం రూ. 2 లక్షలు మంజూరు చేసింది. స్వయం ఉపాధిలో భాగంగా ఆమె ఏర్పాటు చేసుకున్న కిరాణ దుకాణాన్ని సోమవారం నారాయణ రెడ్డి ప్రారంభించారు కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దశరథ్‌నాయక్, సర్పంచ్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకట్రాములు, నాయకులు హన్మనాయక్, భాస్కర్‌రెడ్డి, చందోజి, రామకృష్ణ, బిక్కు నాయక్, నర్సింహ, బిక్షపతి, రవి, శ్రీకాంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు పట్టణంలో శ్రీశైలం-హైద్రాబాద్ ప్రధాన రహదారిపై హైదరాబాద్ రూట్‌లో ముర్తోజుపల్లి గ్రామానికి చెందిన కాలె నర్సింహ స్వయం ఉపాధిలో భాగంగా ఏర్పాటు చేసుకున్న ఆశా చికెన్ సెంటర్‌ను సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలె నర్సింహ, సర్పంచ్ గుర్రం కరుణశ్రీ, వస్పుల సాయిలు, రాంపాల్, మల్లేశ్, వెంకట్ రెడ్డి, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ విజయంతో తెలుగు తమ్ముళ్ల సంబురాలు

ఆమనగల్లు : ఏపీలోని నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డి ఘన విజయం పట్ల ఆమనగల్లు పట్టణంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల ఫలితం వెలువడగానే టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్టాండ్ ఎదుట శ్రీశైలం-హైద్రాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు బికుమాండ్ల యాదయ్య, కాలె మల్లయ్య, గాజుల పద్మనాభం, గాజుల శ్రీను, కుమార్‌గౌడ్ ఎంగళి శ్రీధర్, వెంకటేశ్, కొప్పు యాదయ్య, సత్యం, జంగయ్య, బుచ్చయ్య, ముద్విన్ యాదయ్య పాల్గొన్నారు.

కడ్తాల్‌లో...

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం పట్ల రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు అసీఫ్ అలీ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తాలో టపాకాయలు కాల్చీ సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్‌గౌడ్, ప్రేమ్, రామచంద్రయ్య, నర్సింహ, జంగయ్య, రాఘవాచారి, రవి, అరుణ్, బానుకిరణ్, శ్రీకాంత్, లక్ష్మణ్, మోహనాచారి, చంద్రశేఖర్, సత్యం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో బాణాసంచా కాలుస్తున్న టీడీపీ నాయకులు

ఆర్టీసీ బస్సు ప్రారంభం

కడ్తాల్ : మండల పరిధిలోని పల్లెచెలుక తండా మీదుగా సంతోష్‌నగర్‌కు సోమవారం ఆర్టీసీ బస్సును పునరుద్ధరించారు. రోడ్డు మరమ్మతుల కారణంగా ఏడు నెలల క్రితం బస్సు నిలివేశారు. రోడ్డు మరమ్మతు కావడం, ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, జడ్పీటీసీ హరిప్రసాద్ దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. దీంతో వారు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సును పునరుద్ధరించాలని కోరడంతో సోమవారం బస్సును అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, నాయకులు రవీందర్ గుప్త, సీతారాం, శ్రీనివాస్,పాండు, లోక్య, బిక్షనాయక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



బస్సు ప్రారంభంలో నాయకులు

సాగు, తాగునీటికి ప్రభుత్వం పెద్ద పీట వేయాలి : జడ్పీటీసీ

ఆమనగల్లు : తాగునీరు, సాగునీటికి ప్రభుత్వం పెద్ద పీట వేయాలని ఆమనగల్లు జడ్పీటీసీ సభ్యుడు కండె హరిప్రసాద్ అన్నారు. మిషన్ భగీరథ పనులు వేగవంతంచేసి తాగునీటిని అందించాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మిషన్ భగీరథలో భాగంగా నూతనంగా నిర్మించే 1.20 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ, సర్పంచ్ గుర్ర కరుణశ్రీకేశవులు, ఎంపీటీసీ నేనావత్ పత్యానాయక్, సుండూరి ఝాన్సీశేఖర్, డాక్టర్ కవిత, నాయకులు వస్పుల సాయిలు, లక్ష్మణ్‌రావు, భగవాన్‌రెడ్డి, మెకానిక్ బాబా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సమన్వయ కమిటీలో రాజకీయాలకు చోటివ్వద్దు

ఆమనగల్లు : రైతు సమన్వయ కమిటీ ఏర్పాటులో రాజకీయాలకు చోటివ్వకూడదని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆమనగల్లులో సోమవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా రైతు సమస్యలు, భూ వ్యవహారాల, వ్యవసాయం పట్ల అవగాహన ఉన్న రైతులతో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ నుంచి సాగుకు పెట్టుబడి కింద ఎకరాకు రూ. 4 వేల చొప్పున ఇస్తామన్న విషయంలో రోజుకో ఆంక్ష విధించడం సరైంది కాదన్నారు.

హరితహారంలో విరివిగా మొక్కలు నాటాలి : ఎంపీపీ

మాడ్గుల : తాగునీరు, పారిశుధ్య కార్యక్రమాల విషయంలో పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీపీ జైపాల్‌నాయక్, ఎంపీడీవో ఫారుక్‌హుస్సెన్ అన్నారు. మండల పరిషత్‌లో సోమవారం పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్లపై మురుగునీరు నిల్వ లేకుండా, చెత్త వేయకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా హరితహారంలో విరివిగా మొక్కలు నాటేలా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ఈ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

బోరు బావులకు దరఖాస్తు చేసుకోవాలి

మాడ్గుల : మండలంలోని షెడ్యూల్ కులాలకు చెందిన సన్న, చిన్నకారు రైతులకు బోర్లు మంజూరుకో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ జైపాల్‌నాయక్ తెలిపారు. షెడ్యూల్ కులాల వారికి ప్రభుత్వం ఉచితంగా బోరు వేసి మోటర్ అందిస్తుందని ఆయన తెలిపారు. సంబంధిత రైతులు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఆర్వోఆర్ జిరాక్స్, కుల, ఆదాయ సర్టిపికెట్లతో వచ్చే నెల 10వ తేదీలోపు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చెక్ డ్యామ్ పూడ్చివేతపై ఫిర్యాదు

ఆమనగల్లు : మండల పరిధిలోని పోలెపల్లి గ్రామ సమీపంలోగల సర్వే నెం.234లో ప్రభుత్వం నిర్మించిన చెక్‌డ్యామ్‌ను గ్రామానికి చెందిన ఓ నాయకుడు మట్టిపోసి పూడ్చి వేస్తున్నాడనీ, అతడిపై చర్యలు తీసుకోవాలని రైతులు సోమవారం ఆమనగల్లు తహసీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. దశాబ్దాల క్రితం నిర్మించిన చెక్ డ్యామ్‌ను రెండేళ్ల క్రితం మిషన్ కాకతీయలో మరమ్మతులు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. బోరుబావుల్లో నీటి ఊట పెరిగి సాగుకు ఉపకరిస్తున్న చెక్‌డ్యామ్‌ను ఇటీవల సత్యనారాయణ అనే వ్యక్తి పూడ్చి వేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామ్మోహన్ పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

ఆదిభట్ల : ఇబ్రహీంపట్నం మండలంలోని బొంగ్లూరు ఆదర్శ పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయుటకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ పి.లావణ్య తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో (డే స్కాలర్) ఆరో తరగతి 23, ఏడో తరగతి 25, ఎనిమిదో తరగతి 15, తొమ్మిదో తరగతిలో 5, మొత్తం 68 సీట్లు మిగిలిపోయాయని వాటిని భర్తీ చేయుటకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆసక్తి గల విద్యార్థులు ఆధారుకార్డు, కులం, పాఠశాల బోనోఫైడ్ సర్టిఫికెట్‌లతో వచ్చి సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు.

భూములు కోల్పోతున్న రైతులను ఆదుకుంటాం

- 31న రైతులతో ప్రత్యేక సమావేశం
- యాచారం మండల తహసీల్దారు పద్మనాభరావు

యాచారం : ఫార్మాకంపెనీలో భూములు కోల్పోతున్న ప్రతి రైతును ఆదుకుంటామని పరిహారం అందలేదని ఏ ఒక్క రైతు ఆందోళన చెందరాదని యాచారం మండల తహసీల్దారు పద్మనాభరావు సోమవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ చెప్పారు. ఈనెల 31న రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

ప్ర: ఫార్మాకంపెనీని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంపెనీకి ఇంత దాక ఎన్ని ఎకరాల భూమి సేకరించారు. ఇందులో పట్టా భూములెన్ని.

జ: మండలంలోని తాడిపర్తి, మేడిపల్లినక్కర్త, నానక్‌నగర్, కుర్మిద్ద గ్రామాల నుంచి 3450 ఎకరాల అస్సైన్డ్ భూములు, 483 ఎకరాల పట్టాభూములు సేకరించాం, మరో 1700ఎకరాల భూములు సేకరించాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి/ఇంటర్వ్యూ



ప్ర : చాలామంది రైతులు మాకు పరిహారం అందడం లేదని ఆందోళన చెందుతున్నారు. కదా!

జ: ఇరువురి మధ్య ఉన్న వివాదం కారణంగా 77 చెక్కులు ఆపాం. వారు సర్దుకొని వస్తే వారం దరికి చెక్కులిస్తాం. ఏ వివాదం ఉన్నా సర్దుకొని వస్తే ఇరువురికి న్యాయం చేస్తాం. తగాదాలకు వెళ్లరాదని చెబుతున్నాం.

ప్ర: కొంత మంది రీసర్వే చేయాలని కోరుతున్నారు కదా.

జ: ఇప్పటికే రీసర్వే చేశాం. అవసరమనిపిస్తే మరోమారు సర్వేచేసి బాధిత రైతులందరిని ఆదుకుంటాం. ఎక్రోంచ్‌మెంట్ ఉన్నా పరిహారమందిస్తున్నాం.

ప్ర: నేడు ఎంత మందికి ఎన్ని కోట్ల రూపాయల చెక్కులందిస్తున్నారు.

జ: 209 మంది రైతులకు 12 కోట్ల రూపాయల చెక్కులందజేస్తున్నాం. ఈ డబ్బుతో ఇతరచోట్ల స్థిరా స్తులు కొనాలని, డబ్బు వృధాగా ఖర్చు చేయరాదని కోరుతున్నాం.

ప్ర: మండలంలో సాదాబైనామా ఎన్ని దరఖాస్తు లందాయి. ఎన్ని పూర్తిచేశారు. ఎంత మందికి పట్టాలు పంపిణీ చేయనున్నారు.

జ: మండలంలో సాదాబైనామా కింద 720 దర ఖాస్తులందాయి. వీటిలో 590 దరఖాస్తులు తిరస్క రించాం. 130 దరఖాస్తులు పట్టాలకు రంగం సిద్ధం చేశాం.

ప్ర: మండలంలో రైతుల భూముల సర్వే నెంబర్ల ఆన్‌లైన్ ఎంత మేర పూర్తిచేశారు. మిగిలిన వాటిని ఎప్పుడు పూర్తిచేస్తారు.

జ: మండలంలో 80శాతం మేర సర్వే నెంబర్లను ఆన్‌లైన్ చేశాం. మిగిలిన వాటిని త్వరలో పూర్తి చేస్తాం.

ప్ర: కుల, ఆదాయ ఇతర సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జ: కళాశాలలకు కులం, ఆదాయం. నివాస సర్టిఫికెట్లు చాలా ముఖ్యమని విద్యార్థులు దరఖాస్తు చేసిన కొన్ని గంటల వ్యవధిలో ఇస్తున్నాం.



మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలను సన్మానించిన సర్పంచ్ మారోజు కళమ్మ శ్రీనివాస్‌చారి

మంత్రి, ఎమ్మెల్యేలను సన్మానించిన సర్పంచ్

యాచారం : మేడిపల్లిలో ఫార్మాకంపెనీ బాధిత రైతులకు చెక్కుల పంపిణీకి వెళుతున్న రవాణా శాఖమంత్రి డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలను యాచారం సర్పంచ్ మారోజు కళమ్మ శ్రీనివాస్‌చారి ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

'ఆధ్యాత్మిక చింతనతో మానసిక ఆనందం'

ఆదిభట్ల : ఆధ్యాత్మిక చింతనతో అనేక మానసిక రుగ్మతులు దూరం అవుతాయని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షులు మర్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో సోమవారం వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి వ్యక్తి తనకున్న సమయంలో కొంత మేరకు దైవ చింతనకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ సర్పంచ్ ప్రభాకర్ గౌడ్, మహేందర్ గౌడ్, గొరిగె క్రిష్ణలు పాల్గొన్నారు.



గణపతి పూజలో పాల్గొన్న ఎంపీపీ

సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభం



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

ఆదిభట్ల : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఆదిభట్ల గ్రామ పంచాయతీలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు సర్పంచ్ భూపతిగళ్ల రాజు, ఉప సర్పంచ్ పల్లె గోపాల్‌గౌడ్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలికక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పది లక్షల నిధులకు ఐదు లక్షలు గ్రామ పంచాయతీ నుంచి తీసుకోగా మరో ఐదు లక్షలు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి ఎమ్మెల్యే కేటాయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రఘువీర్ గౌడ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్

మంచాల : ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జడ్పీటీసీ సభ్యుడు భూపతిగళ్ల మహిపాల్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోమవారం మంచాల మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజల నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు మండలానికి వస్తారని చెప్పారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ విజ్ఞాపనలు స్వీకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ జిలమోని సత్తయ్యలున్నారు.



విజ్ఞాపనలు స్వీకరిస్తున్న జడ్పీటీసీ మహిపాల్



ఫొటో గ్రేడ్‌షో-2017 వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మంచాల : సెప్టెంబర్ 8-10 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ఫొటో గ్రేడ్ షో-2017కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను తెలంగాణ ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మంచాలలో విడుదల చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, ఎంపీడీవో నాగమణి, ఫొటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జి అజయ్, ఏర్పుల మల్లేష్, మంచాల మండల గౌరవ అధ్యక్షురాలు అనిత, సంఘం నాయకులు చిందం రఘుపతి మండల అధ్యక్షుడు ఎం.సతీష్, శ్రీనివాస్, పెద్దిరాజు, శేఖర్, బాల్‌రాజ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, జంగయ్య, చిత్తాపూర్ సర్పంచ్ జిలమోని సత్తయ్యలు పాల్గొన్నారు.

రూబెల్లా టీకా మందు పంపిణీ

మంచాల : మంచాల మండల పరిధిలోని జాపాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు తట్టు రూబెల్లా నివారణ టీకా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డా. విజయలలిత, సర్పంచ్ పుడుత నాగరాజు, మండల విద్యాధికారి రఘుకుమార్, ఉపాధ్యాయులు సలీం, అంగన్‌వాడీ టీచర్లు అంబమ్మ, రజిత, ఆశావర్కర్లు కవిత, మంజుల పాల్గొన్నారు.



తెలంగాణలోనూ నంద్యాల ఫలితాలే..

- 'పట్నం'లో మళ్లీ పాగావేస్తాం..
- టీడీపీ జిల్లా నాయకుడు చీరాల రమేష్

మంచాల : రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలోనూ నంద్యాల ఫలితాలే పునరావృతం అవుతాయని టీడీపీ జిల్లా నాయకుడు చీరాల రమేష్ చెప్పారు. టీడీపీ జిల్లా నాయకుడు సీహెచ్. చక్రపాణి, బత్తుల మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బద్రీనాథ్‌గుప్త, బాల్‌రెడ్డిలతో కలిసి సోమవారం విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పాలనాదక్షతకు ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనమని కొనియాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా నాయకుడు చీరాల రమేష్ తదితరులు

టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ బురుడీ మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని రాబోవు ఎన్నికల్లో తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం ఖాయమని స్పష్టం చేశారు. అంతేగాక ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనూ మళ్లీ పాగా వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పాలమూరు జిల్లాకు నీటి వాటాను కేటాయించాలి

ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్

షాద్‌నగర్ : వెనుకబాటుతనంతో తెలంగాణ ఉద్యమానికి చేయూతనిచ్చి, రాష్ట్ర ఏర్పాటుకు దోహదపడిన ఉభయ పాలమూరు జిల్లాకు నీటి వాటాను కేటాయించాలని పాలమూరు అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్ డిమాండ్‌చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఇన్స్‌పెక్షన్ బంగ్లాలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాగా పాలమూరు గుర్తించబడిందని, నీటి వాట లేకపోవడంతోనే కరువు, వలసలు ఉన్నాయన్న విషయం అందరికీ తెలుసునని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఉద్యమంలో చెప్పడం, దేశస్థాయిలో పాలమూరు జిల్లా దుస్థితిని పదేపదే ప్రస్తావించడంతోనే తెలంగాణ ఉద్యమానికి ఊపొచ్చిందన్నారు. పాలమూరు జిల్లాతోనే సాగునీటి వాటా ప్రస్తావన వచ్చి రాష్ట్ర విభజన తరువాత నీటి వాటా కేటాయింపు జరిగిందన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం వస్తే పాలమూరు జిల్లాకు న్యాయం జరుగుతుందని భావిస్తే... జిల్లాకు రావాల్సిన నీరు నల్గొండ లాంటి జిల్లాలకు తీసుకువెళ్లడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న నార్లపాడ్ ప్రాజెక్ట్ నుంచి నల్గొండ జిల్లాలోని డిండి ఎత్తుపెంచి నీటిని తీసుకువెళ్తామనడం సరైన నిర్ణయం కాదని అన్నారు. పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చేస్తున్న తీవ్ర నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం ఉభయ పాలమూరు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి లక్ష్మీదేవిపల్లి లాంటి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి, డిండి ప్రాజెక్ట్ నీటి తరలింపును మానుకోవాలని హరగోపాల్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నర్సింహులు, టీజేఏసీ నాయకుడు టీజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, మహేశ్వరం

నియోజకవర్గాలకు సాగునీరు

● రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: డిండి ప్రాజెక్టు శివన్నగూడ ఎత్తిపోతల ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు సాగు నీరు తీసుకు వచ్చి బీడుభూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డా.పి.మహేందర్‌రెడ్డి అన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా వికారాబాద్ జిల్లాకు సాగు నీరిస్తామని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నంలో సోమవారం జిల్లా స్థాయి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులకు ఉచిత చేప పిల్లల సరఫరాపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 3 లక్షల మంది మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దీంట్లో బాగంగానే ఉమ్మడి రండారెడ్డి జిల్లాలో 3.40 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఒక్క రంగారెడ్డి జిల్లాలో కోటి 45 లక్షల చేప పిల్లలు పంపిణీ చేస్తామని అన్నారు. బీసీలు, వృత్తిదారులను ఆర్థికంగా అభివృద్ధిలోకి తేవడానికి బడ్జెట్‌లో నాలుగు వేల కోట్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 1350 చెరువుల అభివృద్ధి, పునరుద్ధరణకోసం 450 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు 150 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్లుగా కరువు పరిస్తితులు ఎదుర్కొంటున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మిసన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ చానళ్ల మరమ్మతులను చేపట్టి వర్షం నీరు నిల్వ ఉండేట్లు పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువుకు నీరొచ్చే పెద్దవాగు, పులిందర్‌వాగుల పునరుద్ధరణ, అక్కడక్కడ చెక్ డ్యాంల నిర్మాణానికి 15.64 కోట్లతో 36 కిలో మీటర్ల పొడవునా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పై కాలువల వెంబడి ఉన్న చెరువులను అనుసంధానం చేయడంద్వారా వర్షం నీరు చెరువుల్లోకి నీరు చేరి పంటలు వెల్లివిరుస్తాయని అన్నారు. ఇబ్రహీంపట్నంలో చేపల మార్కెట్‌కు కోటి రూపాయలు మంజూరైనట్లు ఆయన చెప్పారు. పంటల కాలనీల కింద ఇబ్రహీంపట్నం డివిజన్‌ను పైలట్ ప్రాజెక్టు కింద తీసుకున్నందున 37 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఇందులో భాగంగానే రైతుల పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ఔటర్ రింగు రోడ్డు సమీపంలో మంగల్‌పల్లి దగ్గర 7 కోట్లతో మార్కెట్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చినంగి వెంకటేశం ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో మదుకర్‌రెడ్డి, మత్స్యశాఖ ఏడీ రాజారాం, ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, జెడ్పీటీసీ అయిలయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకటరమణారెడ్డి, నగర పంచాయతీ చైర్మెన్ కె.భరత్‌కుమార్, నాస మహదేవ్, నర్సింహ, నాయకులు దూస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని వినతి

ఆమనగల్లు: ఆయుష్ శాఖలోని హోమియోపతి, ఆయుర్వేద ఆసుపత్రులలో 30 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న ఊద్యోగుల రైజ్ చేయాలని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, ముద్విన్ మండలాల స్వీపర్లు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం ఆమనగల్లుకు వచ్చిన ఎమ్మెల్సీకి స్వీపర్ల సంఘం నాయకురాళ్లు నర్సమ్మ, సక్కమ్మ, భారతమ్మలు వినతి పత్రం అందజేశారు.

ఎయిర్‌పోర్ట్‌లో బంగారం పట్టివేత

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మళ్లీ బంగారం పట్టుబడింది. నిన్న జరిగిన బంగారం పట్టివేత సంఘటన మరువక ముందే వరుసగా రెండోరోజూ భారీ మొత్తంలో బంగారు నగలు దొరకడం విశేషం. కౌలాలంపూర్ నుంచి వస్తున్న విమానంలో కొందరు ప్రయాణికులు దొంగచాటుగా బంగారం తెస్తున్నట్టు ఇంటలిజెన్స్ కస్టమ్స్ అధికారులకు సమాచారం అందింది. తనిఖీ చేయగా ముగ్గురు ప్రయాణికుల లగేజీల్లో నాలుగు బంగారు గొలుసులు, ఆరు బంగారు కడియాలు లభ్యమయ్యాయి. వీటిని స్వాధీనం చేసుకొని తూకం వేయగా ఒక కిలో 505 గ్రాముల బరువు ఉన్నట్టు తేలింది. ఈ ఆభరణాలను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు.

ఎక్కడ చూసినా అవినీతే..

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)/ మహేశ్వరం): రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతే కనిపిస్తుందని అవినీతికి పాల్పడే వారు ఎప్పటికైనా జైలుకు వెళ్లక తప్పదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో బీజేపీ కిసాన్‌మోర్చా కూరగాయ రైతుల సమస్యలపై 'రైతు పంచాయతీ' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళీధర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత కూడా రైతు ఆత్మహత్యలు ఉండవనుకంటే ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యలు కొనసాగుతున్నకొద్దీ మీరేమీ చేస్తున్నారనే ప్రశ్న ప్రభుత్వానికి తప్పక ఉంటుందని అన్నారు. తెలంగాణలో ఏడాదికి వేయి మంది రైతులు చనిపోతుంటే బంగారు తెలంగాణ అని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. బంగారు తెలంగాణ పదం ప్రచారానికో, నినాదానికో మాత్రమే తప్పా ఆచరణలో జరగడం లేదన్నారు. ఐటీ కంపెనీలతో బంగారు తెలంగాణ రాదు.. మనిషికి అన్నం పెట్టే రైతుకు అండగా ఉన్ననాడే దేశం బాగుంటుందన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదని అన్నారు. తెలంగాణ గడ్డ నడుస్తుందంటే టీఆర్ఎస్ ప్రభుత్వం వలన కాదని రైతువల్లేనన్నారు. ధర్మరాజు వారసులు ఎవరైనా ఉన్నారంటే వారు రైతులేనన్నారు. రైతుల్లోనే ధర్మం ఉందని అలాంటి రైతును నిర్లక్ష్యం చేస్తే ఫలితం అనుభవించాల్సి ఉంటుందన్నారు. రైతే ప్రాణం అని భావించే బీజేపీ పార్టీ వారి తరుపునే పోరాడుతుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం రంగారెడ్డిజిల్లాలో ప్రయోగాత్మకంగా రైతు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు తమకు సమస్య వస్తే ఈ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సహాయం అడగవచ్చని రైతులందరికీ బీజేపీ అండగా ఉంటుందన్నారు. రైతు సమస్యలు పరిష్కరించకుంటే మేము అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కరిస్తామన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వెజిటబుల్ హబ్‌ను ఏర్పాటు చేసి ఇతర దేశాలకు ఇక్కడ పండిన ఉత్పత్తులను ఎగుమతి చేస్తామన్నారు. తెలంగాణలో మీ పార్టీకి బలమే లేదు.. మీరేమీ చేస్తారని ఒకాయన అంటాడు.. నీవు పుట్టుకతోనే బలంతో పుట్టావా? నీ కంటే ముందు కాంగ్రెస్ అధికారంలో లేదా? నీవు ఎలా వచ్చావు? ఈ దేశం చాల మందిని చూసిందన్నారు. రాష్ట్రంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. మార్కెట్లలో కమీషన్ల దందా నడుస్తుంటే దళారులకు అంత ధైర్యం ఎక్కడ నుంచి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. వీరి వెనుక మంత్రులు లేకుండా ఈ స్థాయిలో బరితెగించి ఎక్కువ కమీషన్లు వసూలు చేయగలుగుతారా? అని ప్రశ్నించారు. నాలుగు రూపాయల కమీషన్ తీసుకోవాల్సిన చోట పది రూపాయలు తీసుకుంటున్నారని ఈ కమీషన్ల దందా ఎక్కడకు వెళ్లిందంటే బతుకమ్మ పండుగ వరకు వెళ్లిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతేనని అవినీతి పరులను ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం వదిలేది లేదని వారు ఎప్పటికైనా జైలుకు వెళ్లాల్సిందేనన్నారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారికి ఎలాంటి గతి పట్టిందో ఇపుడు అవినీతి చేసే వారికి అదే గతి పడుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారు కొందరు జైలుకు వెళ్లగా మిగతా వారు అధికార పార్టీలో చేరిపోయారని ఎద్దేవా చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు



హాజరైన రైతులు

ఒక్క అభివృద్ధి పనీ లేదు

రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగడం లేదని రైతుల కోసం ఫసల్‌బీమా యోజన పథకం అమలు చేయమని కోరితే దీన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఇళ్లు కట్టిస్తామని కేంద్రం నుంచి డబ్బు తీసుకుని ఒక్క ఇల్లు కట్టించడం లేదని ఆరోపించారు. దీనిపై కేంద్రం ప్రశ్నిస్తే రాష్ట్రంపై అధికారం చెలాయిస్తున్నారని గగ్గోలు పెడతారన్నారు. ఇక నుంచి ఆ జిల్లా బీజేపీదేనని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అనునిత్యం స్పందిస్తూ వారికి అండగా ఉంటామన్నారు.

రైతులకేదీ ప్రాధాన్యత: సుగుణాకర్‌రావు

ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు మాట్లాడుతూ రైతులంతా సంఘటితమై సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రైతు గిట్టుబాటు ధర, దళారీ వ్యవస్థ అరికట్టేందుకు రైతు పక్షాన తాము పోరాడతామన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటికూడా అమలు చేయకుండా పూర్తిగా ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మండి పడ్డారు. కేసీఆర్ 40 నెలల పాలనలో రైతులను, ప్రజలను పట్టించుకోకుండా కుటుంబానికే ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం ఐటి పరిశ్రమల చుట్టూ తిరిగితే బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డిజిల్లాను వెజిటేబుల్ హబ్‌గా తయారు చేస్తామన్న ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు పర్చకుండా ప్రతి రోజు రైతులను అనేక రకాలుగా ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు.

రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి: కృష్ణంరాజు

జాతీయ ఉద్యానశాఖ బోర్డు సభ్యులు సత్య కృష్ణంరాజు మాట్లాడుతూ రైతులు సంఘాలుగా ఏర్పడితే జాతీయ ఉద్యానబోర్డు నుంచి రాయితీపై పాలీహౌస్‌లు, కోల్డ్‌స్టోరేజ్‌లు, ఇతర పరికరాలు పంపిణీ చేస్తామన్నారు. జాతీయ ఉద్యానబోర్డుకు గతంలో రూ. 350 కోట్ల బడ్జెట్ ఉండేదని మోదీ ప్రధాని అయిన తరువాత రూ. 850కోట్లకు పెంచారని చెప్పారు. ఉద్యాన బోర్డు అమలు చేసే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'కేంద్ర పథకాలను నీరుగారుస్తున్నారు'

కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడితే ఆ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా నీరుగారుస్తుందని బీజెపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సిహారెడ్డి అన్నారు. జిల్లాలో ఉన్న రైతు బజార్లలో దళారుల రాజ్యం నడుస్తుంధని ఎంతో కష్టపడి పంటలు పండించిన రైతులకు సరైన గిట్టు భాటు ధర లేక మరింత అప్పుల పాలవుతున్నారన్నారు. సమయానికి బ్యాంకు రుణాలు అందక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఏనాడు వ్యవసాయం చేయకుండా ఏసీల్లో తిరిగే కేసీఆర్‌కు ఉత్తమ రైతు అవార్డు రావడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ప్రముఖ విత్తన కంపెనీ యాజమాన్యాలతో ఒప్పందం కుదుర్చుకొని ఉత్తమ రైతు అవార్డు తీసుకున్న కేసీఆర్ రాష్టంలోని రైతులను పట్టించుకోకపోతే రైతులకు అండగా ఉద్యమాలు చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు భోజిజిరెడ్డి, విజయ, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆచారి, అంజన్‌కుమార్, నర్సింహారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. పాపయ్యగౌడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కె. ప్రతాప్‌రెడ్డి, జంగయ్యయాదవ్, మాదవాచారి, సుధాకర్‌శర్మ, అర్జున్‌రెడ్డి, యాదీష్, మధన్‌మోహన్‌గుప్త, వెంకటేష్‌గౌడ్, సుధర్శన్‌యాదవ్, భాషామల్లారెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

చెమటోడ్చి పండిస్తాం..



గ్రామాల్లో ఎన్నో కష్టాలు పడుతూ ఎండకు, వానకు చెమటోడ్చి పంటలు పండిస్తాం. పండించిన పంటలు కూరగాయలు, ఆకుకూరలు నగరంలోని రైతు బజారులకు తరలిస్తే అక్కడా రైతుకు అడుగడుగునా మోసమే, కూరగాయలకు గిట్టు బాటు ధర లేకపోవడంతో పాటు దళారుల భాదలు అధికంగా ఉన్నాయి. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి.

-ఎడమ రాంరెడ్డి, రైతు ,మంచాల మండలం

సమస్యలు పట్టించుకోవడం లేదు..



రైతుల సమస్యలను పట్టించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నగరంలో ఉన్న మాదన్నపేట, మీర్‌ఆలాంమండిల వద్ద రైతులు పండించిన కూరగాయలు అమ్ముకోవడానికి దళారులదే రాజ్యం. మార్కెట్‌కు వెళితే అక్కడా రైతులకు తాగునీరు, షెడ్లు ఉండవు. బీజేపీ కిసాన్‌మోర్చ రైతు పంచాయితీ కార్యక్రమం పెట్టడం చాలా నందంగా ఉంది.

-ఏనుగు రాంరెడ్డి రైతు, నాదర్‌గూల్

గిట్టుబాటు లేదు..



సంవత్సర కాలం మెత్తం కష్టపడి పంటలు పండిస్తే ఆ పంటలకు గిట్టుభాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు చాలా వచ్చాయి. రైతులు కూరగాయలను మార్కెట్‌కు తరలించడానికి సరైన సమయంలో బస్సులు నడపాలి. ప్రభుత్వం నిర్ణయించిన 4 రూపాయలున్న కమీషన్‌ను 12 రూపాయలు వసూలు చేస్తున్న దళారీ వ్యవస్థను రైతు బజారుల్లో సాగకుండా చూడాలి.

-దంటు మదుసూదన్‌రెడ్డి రైతు, మంచాల మండలం ఆరుట్ల

వ్యవసాయం కష్టంగా..



ఈ రోజుల్లో వ్యవసాయం చేయాలంటే చాలా కష్టంగా ఉంది. ఒక్కరోజు కూలీ 3 నుంచి 4 వందలు ఇస్తే తప్పా పని చేయడానికి కూలీలు రావడం లేదు. కూరగాయలు చెడిపోకుండా రైతులందరికి అందుబాటులో కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలి . రైతు పండించిన పంటలను స్వయంగా రైతులే అమ్ముకునేలా దళారులను మార్కెట్‌ల వద్ద కు రాకుండా ప్రభుత్వాలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

-సుగుణ మహిళా రైతు రాంచంద్రగూడ మహేశ్వరం మండలం

ఇబ్రహీంపట్నం, మహేశ్వరం

నియోజకవర్గాలకు సాగునీరు

● రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: డిండి ప్రాజెక్టు శివన్నగూడ ఎత్తిపోతల ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు సాగు నీరు తీసుకు వచ్చి బీడుభూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డా.పి.మహేందర్‌రెడ్డి అన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా వికారాబాద్ జిల్లాకు సాగు నీరిస్తామని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నంలో సోమవారం జిల్లా స్థాయి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులకు ఉచిత చేప పిలల్ల సరఫరాపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 3 లక్షల మంది మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దీంట్లో బాగంగానే ఉమ్మడి రండారెడ్డి జిల్లాలో 3.40 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఒక్క రంగారెడ్డి జిల్లాలో కోటి 45 లక్షల చేప పిల్లలు పంపిణీ చేస్తామని అన్నారు. బీసీలు, వృత్తిదారులను ఆర్థికంగా అభివృద్ధిలోకి తేవడానికి బడ్జెట్‌లో నాలుగు వేల కోట్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 1350 చెరువుల అభివృద్ధి, పునరుద్ధరణకోసం 450 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు 150 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్లుగా కరువు పరిస్తితులు ఎదుర్కొంటున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మిసన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ చానళ్ల మరమ్మతులను చేపట్టి వర్షం నీరు నిల్వ ఉండేట్లు పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువుకు నీరొచ్చే పెద్దవాగు, పులిందర్‌వాగుల పునరుద్దరణ, అక్కడక్కడ చెక్ డ్యాంల నిర్మాణానికి 15.64 కోట్లతో 36 కిలో మీటర్ల పొడవునా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పై కాలువల వెంబడి ఉన్న చెరువులను అనుసంధానం చేయడంద్వారా వర్షం నీరు చెరువుల్లోకి నీరు చేరి పంటలు వెల్లివిరుస్తాయని అన్నారు. ఇబ్రహీంపట్నంలో చేపల మార్కెట్‌కు కోటి రూపాయలు మంజూరైనట్లు ఆయన చెప్పారు. పంటల కాలనీల కింద ఇబ్రహీంపట్నం డివిజన్‌ను పైలట్ ప్రాజెక్టు కింద తీసుకున్నందున 37 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఇందులో భాగంగానే రైతుల పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ఔటర్ రింగు రోడ్డు సమీపంలో మంగల్‌పల్లి దగ్గర 7 కోట్లతో మార్కెట్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చినంగి వెంకటేశం ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో మదుకర్‌రెడ్డి, మత్స్యశాఖ ఏడీ రాజారాం, ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, జెడ్పీటీసీ అయిలయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకటరమణారెడ్డి, నగర పంచాయతీ చైర్మెన్ కె.భరత్‌కుమార్, నాస మహదేవ్, నర్సింహ, నాయకులు దూస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని వినతి

ఆమనగల్లు: ఆయుష్ శాఖలోని హోమియోపతి, ఆయుర్వేద ఆసుపత్రులలో 30 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న ఉద్యోగుల రైజ్ చేయాలని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, ముద్విన్ మండలాల స్వీపర్లు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం ఆమనగల్లుకు వచ్చిన ఎమ్మెల్సీకి స్వీపర్ల సంఘం నాయకురాళ్లు నర్సమ్మ, సక్కమ్మ, భారతమ్మలు వినతి పత్రం అందజేశారు.

ఎయిర్‌పోర్ట్‌లో బంగారం పట్టివేత

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మళ్లీ బంగారం పట్టుబడింది. నిన్న జరిగిన బంగారం పట్టివేత సంఘటన మరువక ముందే వరుసగా రెండోరోజూ భారీ మొత్తంలో బంగారు నగలు దొరకడం విశేషం. కౌలాలంపూర్ నుంచి వస్తున్న విమానంలో కొందరు ప్రయాణికులు దొంగచాటుగా బంగారం తెస్తున్నట్టు ఇంటలిజెన్స్ కస్టమ్స్ అధికారులకు సమాచారం అందింది. తనిఖీ చేయగా ముగ్గురు ప్రయాణికుల లగేజీల్లో నాలుగు బంగారు గొలుసులు, ఆరు బంగారు కడియాలు లభ్యమయ్యాయి. వీటిని స్వాధీనం చేసుకొని తూకం వేయగా ఒక కిలో 505 గ్రాముల బరువు ఉన్నట్టు తేలింది. ఈ ఆభరణాలను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు.

ఎక్కడ చూసినా అవినీతే..

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)/ మహేశ్వరం): రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతే కనిపిస్తుందని అవినీతికి పాల్పడే వారు ఎప్పటికైనా జైలుకు వెళ్లక తప్పదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో బీజేపీ కిసాన్‌మోర్చా కూరగాయ రైతుల సమస్యలపై 'రైతు పంచాయతీ' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళీధర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత కూడా రైతు ఆత్మహత్యలు ఉండవనుకంటే ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యలు కొనసాగుతున్నకొద్దీ మీరేమీ చేస్తున్నారనే ప్రశ్న ప్రభుత్వానికి తప్పక ఉంటుందని అన్నారు. తెలంగాణలో ఏడాదికి వేయి మంది రైతులు చనిపోతుంటే బంగారు తెలంగాణ అని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. బంగారు తెలంగాణ పదం ప్రచారానికో, నినాదానికో మాత్రమే తప్పా ఆచరణలో జరగడం లేదన్నారు. ఐటీ కంపెనీలతో బంగారు తెలంగాణ రాదు.. మనిషికి అన్నం పెట్టే రైతుకు అండగా ఉన్ననాడే దేశం బాగుంటుందన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదని అన్నారు. తెలంగాణ గడ్డ నడుస్తుందంటే టీఆర్ఎస్ ప్రభుత్వం వలన కాదని రైతువల్లేనన్నారు. ధర్మరాజు వారసులు ఎవరైనా ఉన్నారంటే వారు రైతులేనన్నారు. రైతుల్లోనే ధర్మం ఉందని అలాంటి రైతును నిర్లక్ష్యం చేస్తే ఫలితం అనుభవించాల్సి ఉంటుందన్నారు. రైతే ప్రాణం అని భావించే బీజేపీ పార్టీ వారి తరుపునే పోరాడుతుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం రంగారెడ్డిజిల్లాలో ప్రయోగాత్మకంగా రైతు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు తమకు సమస్య వస్తే ఈ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సహాయం అడగవచ్చని రైతులందరికీ బీజేపీ అండగా ఉంటుందన్నారు. రైతు సమస్యలు పరిష్కరించకుంటే మేము అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కరిస్తామన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వెజిటబుల్ హాబ్‌ను ఏర్పాటు చేసి ఇతర దేశాలకు ఇక్కడ పండిన ఉత్పత్తులను ఎగుమతి చేస్తామన్నారు. తెలంగాణలో మీ పార్టీకి బలమే లేదు.. మీరేమీ చేస్తారని ఒకాయన అంటాడు.. నీవు పుట్టుకతోనే బలంతో పుట్టావా? నీ కంటే ముందు కాంగ్రెస్ అధికారంలో లేదా? నీవు ఎలా వచ్చావు? ఈ దేశం చాల మందిని చూసిందన్నారు. రాష్ట్రంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. మార్కెట్లలో కమీషన్ల దందా నడుస్తుంటే దళారులకు అంత ధైర్యం ఎక్కడ నుంచి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. వీరి వెనుక మంత్రులు లేకుండా ఈ స్థాయిలో బరితెగించి ఎక్కువ కమీషన్లు వసూలు చేయగలుగుతారా? అని ప్రశ్నించారు. నాలుగు రూపాయల కమీషన్ తీసుకోవాల్సిన చోట పది రూపాయలు తీసుకుంటున్నారని ఈ కమీషన్ల దందా ఎక్కడకు వెళ్లిందంటే బతుకమ్మ పండుగ వరకు వెళ్లిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతేనని అవినీతి పరులను ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం వదిలేది లేదని వారు ఎప్పటికైనా జైలుకు వెళ్లాల్సిందేనన్నారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారికి ఎలాంటి గతి పట్టిందో ఇపుడు అవినీతి చేసే వారికి అదే గతి పడుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారు కొందరు జైలుకు వెళ్లగా మిగతా వారు అధికార పార్టీలో చేరిపోయారని ఎద్దేవా చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు



హాజరైన రైతులు

ఒక్క అభివృద్ధి పనీ లేదు

రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగడం లేదని రైతుల కోసం ఫసల్‌బీమా యోజన పథకం అమలు చేయమని కోరితే దీన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఇళ్లు కట్టిస్తామని కేంద్రం నుంచి డబ్బు తీసుకుని ఒక్క ఇల్లు కట్టించడం లేదని ఆరోపించారు. దీనిపై కేంద్రం ప్రశ్నిస్తే రాష్ట్రంపై అధికారం చెలాయిస్తున్నారని గగ్గోలు పెడతారన్నారు. ఇక నుంచి ఆ జిల్లా బీజేపీదేనని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అనునిత్యం స్పందిస్తూ వారికి అండగా ఉంటామన్నారు.

రైతులకేదీ ప్రాధాన్యత: సుగుణాకర్‌రావు

ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు మాట్లాడుతూ రైతులంతా సంఘటితమై సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రైతు గిట్టుబాటు ధర, దళారీ వ్యవస్థ అరికట్టేందుకు రైతు పక్షాన తాము పోరాడతామన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటికూడా అమలు చేయకుండా పూర్తిగా ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మండి పడ్డారు. కేసీఆర్ 40 నెలల పాలనలో రైతులను, ప్రజలను పట్టించుకోకుండా కుటుంబానికే ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం ఐటి పరిశ్రమల చుట్టూ తిరిగితే బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డిజిల్లాను వెజిటేబుల్ హబ్‌గా తయారు చేస్తామన్న ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు పర్చకుండా ప్రతి రోజు రైతులను అనేక రకాలుగా ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు.

రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి: కృష్ణంరాజు

జాతీయ ఉద్యానశాఖ బోర్డు సభ్యులు సత్య కృష్ణంరాజు మాట్లాడుతూ రైతులు సంఘాలుగా ఏర్పడితే జాతీయ ఉద్యానబోర్డు నుంచి రాయితీపై పాలీ హౌస్‌లు, కోల్డ్‌స్టోరేజ్‌లు, ఇతర పరికరాలు పంపిణీ చేస్తామన్నారు. జాతీయ ఉద్యానబోర్డుకు గతంలో రూ. 350 కోట్ల బడ్జెట్ ఉండేదని మోదీ ప్రధాని అయిన తరువాత రూ. 850కోట్లకు పెంచారని చెప్పారు. ఉద్యాన బోర్డు అమలు చేసే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'కేంద్ర పథకాలను నీరుగారుస్తున్నారు'

కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడితే ఆ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా నీరుగారుస్తుందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. జిల్లాలో ఉన్న రైతు బజార్లలో దళారుల రాజ్యం నడుస్తుంధని ఎంతో కష్టపడి పంటలు పండించిన రైతులకు సరైన గిట్టు భాటు ధర లేక మరింత అప్పుల పాలవుతున్నారన్నారు. సమయానికి బ్యాంకు రుణాలు అందక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఏనాడు వ్యవసాయం చేయకుండా ఏసీల్లో తిరిగే కేసీఆర్‌కు ఉత్తమ రైతు అవార్డు రావడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ప్రముఖ విత్తన కంపెనీ యాజమాన్యాలతో ఒప్పందం కుదుర్చుకోని ఉత్తమ రైతు అవార్డు తీసుకున్న కేసీఆర్ రాష్ట్రంలోని రైతులను పట్టించుకోకపోతే రైతులకు అండగా ఉద్యమాలు చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు భోజిజిరెడ్డి, విజయ, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆచారి, అంజన్‌కుమార్, నర్సింహారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. పాపయ్యగౌడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కె. ప్రతాప్‌రెడ్డి, జంగయ్యాయాదవ్, మాదవాచారి, సుధాకర్‌శర్మ, అర్జున్‌రెడ్డి, యాదీష్, మధన్‌మోహన్‌గుప్త, వెంకటేష్‌గౌడ్, సుధర్శన్‌యాదవ్, భాషామల్లారెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

చెమటోడ్చి పండిస్తాం..



గ్రామాల్లో ఎన్నో కష్టాలు పడుతూ ఎండకు, వానకు చెమటోడ్చి పంటలు పండిస్తాం. పండించిన పంటలు కూరగాయలు, ఆకుకూరలు నగరంలోని రైతు బజారులకు తరలిస్తే అక్కడా రైతుకు అడుగడుగునా మోసమే, కూరగాయలకు గిట్టు బాటు ధర లేకపోవడంతో పాటు దళారుల భాదలు అధికంగా ఉన్నాయి. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి.

-ఎడమ రాంరెడ్డి, రైతు ,మంచాల మండలం

సమస్యలు పట్టించుకోవడం లేదు..



రైతుల సమస్యలను పట్టించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నగరంలో ఉన్న మాదన్నపేట, మీర్‌ఆలాంమండిల వద్ద రైతులు పండించిన కూరగాయలు అమ్ముకోవడానికి దళారులదే రాజ్యం. మార్కెట్‌కు వెళితే అక్కడా రైతులకు తాగునీరు, షెడ్లు ఉండవు. బీజేపీ కిసాన్‌మోర్చ రైతు పంచాయితీ కార్యక్రమం పెట్టడం చాలా నందంగా ఉంది.

-ఏనుగు రాంరెడ్డి రైతు, నాదర్‌గూల్

గిట్టుబాటు లేదు..



సంవత్సర కాలం మెత్తం కష్టపడి పంటలు పండిస్తే ఆ పంటలకు గిట్టుభాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు చాలా వచ్చాయి. రైతులు కూరగాయలను మార్కెట్‌కు తరలించడానికి సరైన సమయంలో బస్సులు నడపాలి. ప్రభుత్వం నిర్ణయించిన 4 రూపాయలున్న కమీషన్‌ను 12 రూపాయలు వసూలు చేస్తున్న దళారీ వ్యవస్థను రైతు బజారుల్లో సాగకుండా చూడాలి.

-దంటు మదుసూదన్‌రెడ్డి రైతు, మంచాల మండలం ఆరుట్ల

వ్యవసాయం కష్టంగా..



ఈ రోజుల్లో వ్యవసాయం చేయాలంటే చాలా కష్టంగా ఉంది. ఒక్కరోజు కూలీ 3 నుంచి 4 వందలు ఇస్తే తప్పా పని చేయడానికి కూలీలు రావడం లేదు. కూరగాయలు చెడిపోకుండా రైతులందరికి అందుబాటులో కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలి . రైతు పండించిన పంటలను స్వయంగా రైతులే అమ్ముకునేలా దళారులను మార్కెట్‌ల వద్ద కు రాకుండా ప్రభుత్వాలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

-సుగుణ మహిళా రైతు రాంచంద్రగూడ మహేశ్వరం మండలం

సాక్షరభారత్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

కందుకూరు : సాక్షరభారత్‌లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలంటే ఆ సంఘం నాయకులు సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో అనురాధకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్ బర్కం వెంకటేష్ మాట్లాడుతూ.. ఏడేళ్ల నుంచి సాక్షరభారత్‌లో పని చేస్తున్న తమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగభద్రత కల్పించడం లేదన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేసి, తమకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఆయన వెంట సాక్షరభారత్ గ్రామ కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలను ప్రజలకు చేరవేయడమే..

కేసీఆర్ సేవాదళ్ లక్ష్యం

కందుకూరు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కేసీఆర్ సేవాదళ్ ముఖ్య ఉద్దేశమని, కష్టపడి పనిచేసే వారిని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తిస్తారని సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.అమీర్ తెలిపారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా అందుగుల సత్యనారాయణ(టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు)ను ఎంపిక చేసిన సందర్భంగా సోమవారం బైరాగూడ గ్రామంలోని అందుగుల సత్యనారాయణ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ.. గత విజయదశమిన ప్రారంభించిన సేవాదళ్ నేటికి రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల సభ్యత్వాలను చేపట్టినట్లు తెలిపారు. సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండటమేసేవాదళ్ లక్ష్యమన్నారు. అందులోభాగంగా కొన్ని సంవత్సరాలుగా అందుగుల సత్యనారాయణ పార్టీ అభ్యున్నతికి పాటుపడుతూ, ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నట్లు గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి మాట్లాడారు.


ఎంపిక పత్రం అందుకుంటున్న సత్యనారాయణ

గత పాలకులు మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు చేరవేయాలని కోరారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు వెన్నంటి ఉన్న అన్నివర్గాల ప్రజలకు రుణపడి ఉన్నట్లు తెలిపారు. అందులో భాగంగా పేద ప్రజల కష్టాలను గుర్తించి గత పాలకులు ప్రవేశ పెట్టలేని పథకాలను రాజకీయాలకతీతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపిక పత్రాన్ని సత్యనారాయణకు అందజేసిన కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గిరిజారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు డిల్లీ గణేష్, మూల హన్మంత్‌రెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరక్టర్లు జిట్ట రాజేందర్‌రెడ్డి, పొట్టి ఆనంద్, సర్పంచ్‌లు జంగయ్య, యాదిరెడ్డి, ఎంపీటీసీ ఈశ్వర్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బిక్షపతి, దేవీలాల్, నాయకులు విఘ్నేశ్వర్‌రెడ్డి, సదానందగౌడ్, యాదయ్య, మోహన్‌రెడ్డి, కాకి దశరథ పాల్గొన్నారు.

ఘనంగా కొనమొల్ల శ్రీనివాస్ పుట్టినరోజు

శంషాబాద్ : టీఆర్ఎస్ మండల యువజన విభాగం నాయకుడు కొనమొల్ల శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి నేతృత్వంలో శ్రీనివాస్ కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటేష్‌గౌడ్, దండు ఇస్తారి, ఎం. శ్రీనివాస్, సుదర్శన్, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్.. పేదలకు వరం


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తీగల


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మహేశ్వరం : గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి తెలంగాణ సర్కార్ పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్, ఎం. వాణీ లు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందారు. వీరు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం ఎమ్మెల్యే తీగలకృష్ణారెడ్డి బాధితుల కుటుంబసభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మగళ్ళ చంద్రయ్య, కూనయాదయ్య, తుమ్మలూరు ఉపసర్పంచ్ మద్దికరుణాకర్‌రెడ్డి, ఆనందం, రాజునాయక్, దేవులానాయక్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు సమన్వయ కమిటీల్లో జాప్యం వద్దు

దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ సర్కార్ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వం ఎంత ప్రతిష్ఠాత్కంగా అమలుపరుస్తున్న రైతుసమన్వయ కమిటీల ఎంపికపై సోమవారం మహేశ్వరం మండల వ్యవసాయాధికారులతో ఎమ్మెల్యే సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీలోపు అన్ని గ్రామాల్లో రైతుల వివరాలను సమగ్రంగా సేకరించాలన్నారు. మండలంలోని 33 గ్రామాల్లో 7,569 మంది రైతులు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారన్నారు. అదేవిధంగా కందుకూరు మండలంలో 29 గ్రామాల్లో 9,700 మంది రైతులు ఉన్నారన్నారు. అందుకోసం సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు సమష్టిగా పనిచేసి సెప్టెంబర్ 9 నాటికి అన్ని గ్రామాల్లో రైతు సమన్వయకమిటీలను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మహేశ్వరం వ్యవసాయశాఖ ఏడీఏ రుద్రమూర్తి, ఏవోలు కోటేశ్వర్‌రెడ్డి, నిర్మల, వెంకటేష్ పాల్గొన్నారు.

'రైతులకు పెద్దపీట వేసిన ఘనత టీఆర్ఎస్‌కే దక్కుతుంది'

కందుకూరు : రాష్ట్రంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని సహకార సంఘం మండల చైర్మన్ సరికొండ మల్లేష్ అన్నారు. సోమవారం మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరక్టర్లు జిట్ట రాజేందర్‌రెడ్డి, పొట్టి ఆనంద్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించడానికి ఈ ప్రాంతంలో ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా రుణమాఫీని పూర్తిస్థాయిలో మంజూరు చేసినట్లు తెలిపారు. సహకారసంఘం ద్వారా ఇప్పటివరకు రూ.5కోట్ల 37లక్షల నిధులతో పంటరుణాన్ని మాఫీ చేసినట్లు తెలిపారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో అధికశాతం ప్రజలు వ్యవసాయరంగంపైనే ఆధారపడుతున్నట్లు గుర్తించి ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి చొరవతో గఫూర్‌నగర్ రెవెన్యూలో రూ.3కోట్ల 50లక్షల వ్యయంతో 5లక్షల మెట్రిక్‌టన్నుల సామర్థ్యంతో గోదాంను నిర్మించినట్లు తెలిపారు. కేసీఆర్ ఉచితవిద్యుత్‌ను అందిస్తున్నారని, దీనికిగాను మండలపరిధిలో పవర్‌గ్రిడ్, 440/220 కేవీ విద్యుత్ కేంద్రాలను నిర్మించినట్లు తెలిపారు. ఇంత అభివృద్ధి చేస్తున్నా ప్రతిపక్ష నాయకులు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సరికొండ పాండు, ఎంపీటీసీ పట్నాల ఈశ్వర్‌గౌడ్, ఎస్.రాజశేఖర్‌రెడ్డి, ఐనవోలు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సరికొండ మల్లేష్

కందుకూరులో టీడీపీ సంబురాలు

కందుకూరు : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంతో కందుకూరులో ఆ పార్టీ నాయకులు సోమవారం సంబురాలను జరుపుకున్నారు. పార్టీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో మిఠాయిలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకుడు వినోద్‌చారి, సర్పంచ్ కాస నర్సింహ్మ, ప్రవీణ్‌నాయక్, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న టీడీపీ నాయకులు

విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కందుకూరు : పేద విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గూడూరు భాస్కర్ ఆరోపించారు. సోమవారం విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలంటూ వివిధ జూనియర్ కళాశాల విద్యార్థులచే శ్రీశైలం జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ. 1800కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే కేసీఆర్ మాట మార్చడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎం భానుప్రసాద్, ఎండి.గఫూర్, మదన్‌లాల్, ప్రశాంత్, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.



రాస్తారోకోలో మాట్లాడుతున్న గూడూరు భాస్కర్

వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం

శంషాబాద్ : మండల కేంద్రం శంషాబాద్‌లోని ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం రాత్రి వినాయక మండపాల నిర్వాహకులతో స్థానిక పోలీసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఏసీపీ నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు పూజలు జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాల వద్ద ఉండే భక్తులను గుర్తించాలని.. ఎవరైనా కొత్తవారు కనిపిస్తే పోలీసులకు సమాచారమందించాలన్నారు. ఈ సమావేశంలో సీఐ మహేశ్, ఎస్సై రమేష్‌నాయక్‌తో పాటు వివిధ ప్రాంతాల్లోని వినాయక ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఏసీపీ నర్సింహులు

గణేషుల వద్ద పలువురి పూజలు




పూజలు చేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి

కందుకూరు : మండలపరిధిలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండలకేంద్రంలో నవతరం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దెబ్బడగూడ గ్రామంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు కొలన్ విఘ్నేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద జిల్లా గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో సాధ మల్లారెడ్డి, మూల హన్మంత్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, జంగయ్య, భూపాల్‌రెడ్డి, వెంకటేష్, వినోద్‌రెడ్డి, లచ్చానాయక్, పాండునాయక్, కె.కృష్ణ, సురేందర్, రాజశేఖర్‌రెడ్డి, దీక్షీత్‌రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

'కొత్త భవనం మంజూరు చేస్తాం'

కొందుర్గు: మండల గ్రంథాలయానికి కొత్త భవనం మంజూరు చేస్తామని మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మనోజ్‌కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని గ్రామ పంచాయతీ వారు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తే కొత్త భవనాన్ని మంజూరు చేస్తామని వివరించారు. ఆయన వెంట అధికారులు శ్వేత, జానకిరాములు, మునీశ్వర్‌రావు తదితరులున్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న మనోజ్‌కుమార్

రూ.125కే విద్యుత్ కనెక్షన్

ఇంటర్వ్యూ


నవీన్‌కుమార్
ట్రాన్స్‌కో, ఏడీఈ, షాద్‌నగర్

షాద్‌నగర్: అక్రమ విద్యుత్ వినియోగాన్ని అరికడుతూ పేదలందరికీ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడానికి ప్రభుత్వం దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ జ్యోతి యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. తెల్లరేషన్ కార్డు ఉన్న గ్రామీణ పేదల గృహాలకు రూ.125కే విద్యుత్ కనెక్షన్‌ను ఇస్తోంది. ఈ పథకంపై ట్రాన్స్‌కో షాద్‌నగర్ ఏడీఈ నవీన్‌కుమార్‌తో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ప్ర: దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ జ్యోతి యోజన పథకం ప్రయోజనం ఏమిటి?

జ: తెల్లరేషన్‌కార్డు కలిగిన పేదల గృహాలకు రూ.125కే విద్యుత్ కనెక్షన్‌ను ఇస్తున్నాం. విద్యుత్ మీటరు, సర్వీస్ వైరు, ఎస్‌ఎంసీ బోర్డు, ఎల్ ఈడీ బల్బులు అందజేస్తున్నాం.

ప్ర: కనెక్షన్ కోసం ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి?

జ: ట్రాన్స్‌కో కార్యాలయంలో లభించే దరఖాస్తులను పూర్తిచేసి విద్యుత్ వినియోగదారుల సేవాకేంద్రంలో రూ.125 చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలి. అనంతరం దరఖాస్తు చేసుకున్న వినియోగదారుడి వద్దకు ట్రాన్స్‌కో సిబ్బంది వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి అవసరాన్ని బట్టి కొత్త లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటును చేస్తారు.

ప్ర: ప్రస్తుతం ఇంటి విద్యుత్ కనెక్షన్ కోసం ఎంత ఫీజు చెల్లించాల్సి వస్తుంది?

జ: పట్టణాల్లో రూ.1,550, పల్లెల్లో రూ.1,425, రెండు బల్బులు, రెండు ఫ్యాన్ల సర్వీస్ కనెక్షన్ కోసం రూ.725 చెల్లించాలి. ప్రస్తుతం ఇస్తున్న రూ.725 కనెక్షన్‌ను కేవలం రూ.125 ఇస్తున్నాం. పేదలందరు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి.

అధికారుల గైర్హాజరును నిరసిస్తూ..

మండల సర్వసభ్య సమావేశం నుంచి సభ్యుల వాకౌట్


నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపీపీలు

కొత్తూర్: మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖల అధికారులు సమయానికి రాకపోవడంతో స్థానిక ఎంపీపీతో పాటు, సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల సమావేశాన్ని వాకౌట్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే... కొత్తూర్ మండల సర్వసభ్య సమావేశం సోమవారం 11 గంటలకు ప్రారంభమయ్యింది. గత రెండు రోజులు ఆయా శాఖల అధికారులకు ఎజెండా కాపీలను కూడ స్థానిక ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అందజేశారు. సమావేశం ప్రారంభమైన అరగంట తర్వాత ఒక్కొక్క అధికారి రావడం ప్రారంభించారు. సమయానికి అధికారులు హాజరు కాకపోవడంతో జడ్పీటీసీ, ఎంపీపీలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. దీంతో సభ వాయిదా పడింది. ఈ సందర్భగా ఎంపీపీ శివశంకర్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, సమయపాలన పాటించడం లేదని, అధికారుల తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్ టౌన్: వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమితి జిల్లా అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిరాజ ఫంక్షన్‌హాల్‌లో జెండా విష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ భవనాన్ని పట్టణంలో స్థలం చూస్తే ప్రభుత్వం ద్వారా పది లక్షల రూపాయలను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వికలాంగులకు అన్ని రకాల ఫలాలు అదేవిధంగా చూస్తానని తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ మాట్లాడుతూ వికలాంగులకు మందకృష్ణ మాదిగతోనే గౌరవ లభించిందని అన్నారు. ప్రభుత్వం వికలాంగులకు అన్ని రకాలసదుపాయాలను సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు శ్రీనివాసచారి, కల్పన, అంజయ్య, అశోక్, శ్రీశైలం, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ డొబేరా

'ఈవ్‌టీజింగ్'ను అరికడదాం..

కేశంపేట: మహిళలు, విద్యార్థులు చైతన్యంతో చేయిచేయి కలిపి ఈవ్ టీజింగ్‌ను అరికడదామని శంషాబాద్ జోన్ షీటీమ్ ఇన్‌చార్జి ఎస్‌ఐ డొబేరా పిలుపునిచ్చారు. కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఐ డొబేరా నేతృత్వంలో ఈవ్ టీజింగ్ నివారణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులు, మహిళల పట్ల పురుషులు అసభ్యంగా ప్రవర్తిస్తే ఊరుకోకుండా పోలీసులకు సమాచాకు అందించాలని సూచించారు. స్త్రీలు లైంగిక వేధింపులకు గురైతే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాంటి వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని తెలిపారు. సమాచారం ఇచ్చే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్‌ఐ వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, పీసీ ఇబ్రహీం, పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం కరుణాకర్‌గౌడ్, ఉపాధ్యాయులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనుల ప్రారంభం

కేశంపేట: కొండారెడ్డిపల్లి గ్రామంలో 14వ ఆర్థిక సంఘం నిధులతో భూగర్భ మురుగుకాల్వల నిర్మాణాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సూరం శ్రీనివాస్, టీడీపీ యువ నాయకుడు పల్లె ఆనంద్‌కుమార్, అశోక్, రాము పాల్గొన్నారు.

'చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి'

షాద్‌నగర్ అర్బన్: చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధవహించాలని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఏ జబ్బార్ అన్నారు. చిన్నారుల ఆరోగ్యం కోసం తట్టు, రుబెల్లా టీకాలను వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులకు సోమవారం టీకాలను వేయించారు. కార్యక్రమంలో జి.సరస్వతి, జాక్లీన్, రమ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'అవినీతిపై నిజాయితీ గెలిచింది'


సంబురాల్లో టీడీపీ శ్రేణులు

షాద్‌నగర్: నంద్యాల ఉప ఎన్నికల్లో అవినీతిపై నిజాయితీ గెలిచిందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఉభయ పాలమూరు జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు పేర్కొన్నారు. టీడీపీ విజయంతో షాద్‌నగర్‌లో తెలుగు తమ్ముళ్లు సంబురాలు జరుపుకున్నారు. స్థానిక చౌరస్తాలో బాణసంచాను కాల్చి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. ప్రతిపక్షనేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి జిమ్ముక్కులు చేసినా, ప్రజలను తప్పుతోవ పట్టించినా నీతి నిజాయితీకే పట్టం కట్టారనిపేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుమార్‌గౌడ్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, లష్కర్‌నాయక్, సాబేర్, శ్రీను, శ్రీశైలంయాదవ్, వెంకటయ్యగౌడ్, సురేష్, పరుశురాం, హన్మంతుయాదవ్, బక్కని శ్రీను, కందివనం బుచ్చిగూడ బాల్‌రాజ్, అనంతయ్య తదతరులు పాల్గొన్నారు.

'భక్తితోనే ముక్తి లభిస్తుంది'

షాద్‌నగర్ టౌన్: భక్తితోనే ప్రతి మనిషికి ముక్తి లభిస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. పదోవార్డులో భగత్‌సింగ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి సోమవారం ప్రత్యేక పూజలు చేసి నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పుష్పమ్మ, నిర్వాహకులు రమేష్, బాస రాజు, నర్సింలు, సుగుణమ్మ, టీఆర్‌ఎస్ నాయకులు నటరాజన్, ప్రవీణ్‌యాదవ్, శ్రీధర్, రాజు పాల్గొన్నారు.

అలరించిన దాండియా



దాండియా ఆడుతున్న మహిళలు

షాద్‌నగర్ టౌన్: పట్టణంలోని న్యూసిటీ కాలనీలో న్యూసిటీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం ముందు ఆదివారం అర్ధరాత్రి వరకు కాలనీ మహిళలు చేసిన దాండియా ప్రదర్శన విశేషంగా అలరించింది. మహిళలు ఎంతో లయబద్ధంగా చేస్తున్న నృతాన్ని చూసిన కాలనీకి చెందిన మహిళలు కూడా వారితో కలిసి నృత్యంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నరెందర్‌రెడ్డి, శ్రీనివాస్, శివ, శరత్‌కుమార్, శ్రీకాంత్‌గౌడ్, రామకృష్ణ, భూపాల్ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుపై గందరగోళం

కేశంపేట: మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామంలో విగ్రహాల ఏర్పాటుపై గందరగోళం నెలకొంది. గ్రామ పంచాయతీ అనుమతి ఇవ్వకపోవడంతో కొందరు యువకులు సోమవారం తహసీల్దార్ లావణ్యను కలిశారు. విషయాన్ని పరిశీలించిన తహసీల్దార్, ఎంపీడీవో పద్మజ, ఎస్‌ఐ బాల్‌రాజ్‌లతో కలిసి గ్రామంలో పర్యటించారు. అంబేద్కర్ విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కొందరు యువకులు కోరగా గతంలోనే ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ విగ్రహాల కోసం కొన్ని కుల సంఘాలు గ్రామ పంచాయతి అనుమతి కోరగా నిరాకరించినట్లు గ్రామ పంచాయతీ సభ్యులు తెలిపారు. దీంతో అంబేద్కర్ విగ్రహాన్ని మరో చోట ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు వారు అధికారులకు తెలిపారు.

విద్యార్థులను పాఠశాలకు పంపించాలి

షాద్‌నగర్ రూరల్ సీఐ మధుసూదన్


మాట్లాడుతున్న రూరల్ సీఐ మధుసూదన్

చౌదరిగూడ: మండల పరిధిలోని వీరన్నపేట, పెద్దఎల్కిచర్ల గ్రామాల మధ్య గొడవజరిగిని విషయం విదితమే. ఈ సందర్భంగా వీరన్నపేట, గాలిగూడ గ్రామాల విద్యార్థులను పెద్దఎల్కిచర్ల ఉన్నత పాఠశాలకు పంపించడం లేదని షాద్‌నగర్ రూరల్ సీఐ మధుసూదన్ తెలిపారు. విద్యార్థులను పాఠశాలకు పంపించాలని, చదువులను మధ్యలో ఆపకూడదని తల్లిదండ్రులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో రెండు గ్రామాల పెద్దలతో సీఐ సమావేశం ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిరోజూ కానిస్టేబుల్‌ను ఉంచుతామని తెలిపారు. పాఠశాలకు దగ్గరలో ఉన్న ఆటోస్టాండ్‌ను మార్చుతామన్నారు. విద్యార్థులను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే నేరుగా జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాల్‌రాజ్, ఎంపీడీవో యాదయ్య, ఎంఈవో కిష్టారెడ్డి, కొందుర్గు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, చౌదరిగూడ ఎస్‌ఐ లింగం, ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన సంగీత విభావరి పలువురిని అలరించింది. తిరుమల తిరుపతి దేవస్థానం - ధర్మప్రచార పరిషత్ వారిచే సంగీత విభావరి కార్యక్రమం ఏర్పాటు చేశారు. గాయని విజితగౌడ్ తన గానగంధర్వ ప్రతిభతో మంత్ర ముగ్ధులను చేశారు. ఈ ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్, ధర్మప్రచార సమితి సభ్యులు బక్కని నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. - షాద్‌నగర్ రూరల్

ఆటే.. ఔషధం



- ప్రతిభ ఉన్నా...ప్రోత్సాహం కరువు
- మెజార్టీ పాఠశాలల్లో పీఈటీలు, పీడీలు లేరు
- సౌకర్యాలు కరువై మరుగున పడుతున్న క్రీడాకారులు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

వికారాబాద్ యాచారం: దేశ కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేయడంలో క్రీడాకారుల పాత్ర ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హాకీ పితామహుడు ధ్యాన్ చంద్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండ్కూలర్, టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా, బ్యాడ్మింటన్ స్టార్స్ పుల్లెల గోపీ చంద్, సైనా నెహ్వాల్, పీవీ సింధు.. ఇలా ఎంతో మంది క్రీడాకారులు మనదేశ కీర్తిపతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించారు. క్రీడల్లో ప్రతిభ కనబరచి దేశానికే గర్వకారణంగా నిలిచారు. ఇలాంటి క్రీడాకారులు వేలాది మందికి మన దేశం పుట్టినిల్లు వంటిది. వారంతా తమకు తాము పేరు సంపాదించడమే కాకుండా మన దేశానికి కూడా వన్నె తెచ్చారు. కానీ దశాబ్దాలు గడుస్తున్నా మిగతా దేశాలతో పోలిస్తే క్రీడల్లో మనం వెనుకంజలో ఉన్నాం. ఒలింపిక్స్‌లో మిగతా దేశాలు వందలాది పథకాలు సాధిస్తుంటే మనం రెండంకెల మార్కును దాటలేకపోతున్నాం. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు తదితర విశేషాలతో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

ఈ రోజునే ఎందుకంటే..

భారతదేశ హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఏటా ఆగస్ట్ 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటారు. ధ్యాన్‌చంద్ ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశం తరపున ప్రాతినిధ్యం వహించి 1928, 1932, 1936లలో వరుసగా స్వర్ణపతకాలను సాధించాడు. 1926-1948 మధ్య హాకీలో 400కు పైగా గోల్స్‌తో రికార్డు సృష్టించాడు. ఇతని సేవలకు గుర్తుగా ప్రభుత్వం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జీవితకాల పురస్కారంగా మేజర్ ధ్యాన్‌చంద్ అవార్డులను ప్రధానం చేస్తోంది.

మరుగున పడుతున్న ప్రతిభ..

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులు చాలా మంది ఉన్నప్పటికీ వారికి తగిన ప్రోత్సాహం, సౌకర్యాలు లేక వెలుగులోకి రావడం లేదు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి దానికి తగ్గ శిక్షణనిచ్చి వెలుగులోకి తేవాల్సిన పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్ల నియామకంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తోంది. కేవలం నగరాలు, పెద్ద పట్టణాల్లో నివాసం ఉంటూ తల్లిదండ్రుల ప్రత్యేక శద్ధతో శిక్షణ తీసుకుంటున్న వారు మాత్రమే క్రీడల్లో తళుక్కుమంటున్నారు. 2016 ఒలింపిక్స్‌లో కాంస్యపతకం సాధించిన పీవీ. సింధును ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. స్వతహాగా క్రీడాకారులైన ఆమె తల్లిదండ్రులు తమ సొంత ఖర్చుతో ఇప్పించిన శిక్షణతో ఎదిగి స్టార్‌గా మారింది.

ఆడతామన్నా శిక్షణ ఇచ్చే వారు లేరు..

విభజనకు పూర్వం ఉమ్మడిగా రంగారెడ్డి జిల్లాలో మొత్తం 482 ఉన్నత, 285 ప్రాథమికోన్నత, 2033 ప్రాథమిక పాఠశాలలున్నాయి. వీటిలో కేవలం 241 ఉన్నత పాఠశాలల్లో మాత్రమే పూర్తి స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారు. వీరిలో ఫిజికల్ డైరెక్టర్లు 61మందికాగా మిగతా 180మంది పీఈటీలు. మిగతా ఉన్నత పాఠశాలల్లో ఆయా పోస్టుల భర్తీ జరగలేదు. ఇక ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎక్కడా వ్యాయామ ఉపాధ్యాయుల ఊసే లేకుండా పోయింది. మెజార్టీ పాఠశాలల్లో శిక్షకులు లేని కారణంగా విద్యార్థులకు క్రీడల పట్ల విపరీతమైన ఆసక్తి ఉన్నా సౌకర్యాల లేమితో ఆ దిశలో ముందుకు సాగే పరిస్థితి లేకుండా పోయింది.



క్రీడాకారులకు సౌకర్యాలు అంతంతే..

పాఠశాలల్లో అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేవలం 300ఉన్నత, 120ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే ఆటస్థలాలు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో అయితే ఒక్క చోట కూడా ఆటస్థలం లేదు. అభివృద్ధికి ఏటా కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ప్రభుత్వం క్రీడా సామాగ్రి పంపిణీకి మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.

పథకాలు ఉన్నా ప్రయోజనం సున్నా..

గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి పంచాయత్ ఖేల్ ఖూద్ అభియాన్(పైకా), గేమ్స్ కింద ప్రతి ఏటా క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తోంది. ఈ పథకాలకు ఏటా లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయి. కానీ క్రీడాకారులకు మాత్రం ఒరిగేదేం లేదు. ఎందుకంటే పాఠశాలల్లో శిక్షకులు, సౌకర్యాలు కల్పించకుండా క్రీడలను నిర్వహించడం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగడం లేదు. పాఠశాలల్లో క్రీడలకు పీరియడ్ కేటాయించాలన్న డిమాండ్ హామీలకే పరిమితమైంది. అమలుకు నోచుకోవడం లేదు.

భూములకు ఉండాల్సిన రికార్డులివే!

భూములు ఉన్న ప్రతి రైతు, పట్టాదారు తప్పనిసరిగా భూమి రికార్డుల గురించి తెలుసుకోవాలి. భూముల వివరాలు ఆయా రికార్డుల్లో నమోదై ఉండాలి. వ్యక్తిగత హక్కు పత్రాలు ఉండి, భూమి స్వాధీనంలో ఉన్నప్పుడు మాత్రమే భూమిపై హక్కుకు పూర్తి భద్రత ఉంటుంది.



ఆయా భూములకు సంబంధించి రెవెన్యూ కార్యాలయాల్లో ఉండే రికార్డులివే

భూమి రకం	సంక్రమించిన విధానం	ఉండవలసిన రికార్డులు
1. పట్టాభూమి	కొనుగోలు	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క నెం-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టర్, గ్రామ లెక్క నెం-3, గ్రామ లెక్క నెం-4 రిజిష్టర్డ్ సేల్ డీడ్, ఫారం 13బీ సర్టిఫికెట్, (తెల్ల కాగితంపై కొనుగోలు చేసినట్లయితే).
2. పట్టాభూమి	అసైన్‌మెంట్	పట్టాభూమి అసైన్డ్ చేసే అవకాశం లేదు.
3. పట్టాభూమి	ఆక్రమణ	ఆక్రమణ చేస్తే కేసవుతుంది.
4. పట్టాభూమి	కౌలు	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టరు, గ్రామ లెక్క-3, 38ఈ సర్టిఫికెట్, (రక్షిత కౌలుదారు సర్టిఫికెట్), పట్టాదారుపాసు పుస్తకం.
5. పట్టాభూమి	కుదువ-తనఖా	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టరు గ్రామ లెక్క-3, పట్టాదారు పాసుపుస్తకం.
6. ప్రభుత్వ భూమి	అసైన్‌మెంట్	గ్రామ లెక్క-1, గ్రామ లెక్క-2, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్ ఎఫ్ఎంబీ లేదా టిప్పన్, (సబ్ డివిజన్ఉన్నప్పుడుమాత్రమే), 1బి రిజిష్టర్, పీపీబీ, టీడీ అసైన్డ్‌మెంట్ రిజిష్టరు, అసైన్డ్ పట్టా.
7. ప్రభుత్వ భూమి	ఆక్రమణ	గ్రామ లెక్క-4సీ, గ్రామ లెక్క-3.
8. ఈనాం భూములు	పట్టాపొందిన ఈనాం భూములు	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్‌ఫారం-1, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, ఓఆర్‌సీ సర్టిఫికెట్, సేత్వార్, ఎఫ్ఎంబీ, టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నపుడు మాత్రమే), పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్.
9. ఈనాం భూములు	పట్టా పొందని ఈనాం భూములు	గ్రామ లెక్క-3, ఈనాం ఫెయిర్ రిజిష్టర్.
10. సీలింగ్ భూములు	వారసత్వం	కుదరదు.
11. సీలింగ్ భూములు	ఆక్రమణ	ప్రభుత్వభూమి ఆక్రమణ పరిధిలోకి వస్తాయి.
12. అటవీ భూములు	2005 డిసెంబర్ 13 ముందు ఆక్రమణ	ఎఫ్ఆర్‌సీ రిజిష్టర్, అటవీ హక్కుల రిజిష్టరు, అటవీ హక్కు పత్రం.
13. అటవీ భూములు	2005 డిసెంబర్ 13 తరువాత ఆక్రమణ	అటవీ చట్టం 1986 ప్రకారం అటవీభూమి ఆక్రమణ నేరం.
14. దేవాదాయ భూములు	కౌలు	ఎండోమెంట్ రిజిష్టర్, గ్రామ లెక్క-3.
15. దేవాదాయ భూములు	కొనుగోలు	ఈ భూముల కొనుగోలు హైకోర్టు అనుమతితో జరగాలి. కొనుగోలు చేశాక ఇవి పట్టా భూములగా మారుతాయి. పట్టా భూముల రిజిష్టరులో ఈ వివరాలు నమోదు చేస్తారు.
16. దేవాదాయ భూములు	ఆక్రమణ	ఆక్రమిస్తే కేసవుతుంది.
17. పట్టాభూమి	వారసత్వం	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, పీపీబీ లేదా టీడీ.
18. పట్టాభూమి	స్త్రీ ధనం-పసుపు కుంకుమ	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, పట్టాదారు పాసుపుస్తకం.
19. పట్టాభూమి	దానం	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, రిజిష్టరు దాన పట్టా, పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్.

'తెలుగు'కు పడదాం గొడుగు

● ఆదరణ కోల్పోతున్న తెలుగు భాష
● ఆంగ్లంపై మోజుతో తల్లిలాంటి భాషను విస్మరిస్తున్న తెలుగువారు..
● నేడు తెలుగు భాష దినోత్సవం, గిడుగు రాంమూర్తి జయంతి

ఉమ్మడి జిల్లా అన్ని భాషలకు నిలయంగా ఉంది. జిల్లా నగరం చుట్టూ విస్తరించి ఉండడంతో మరాఠి, కన్నడ, బెంగాలీ, ఉర్దూ, హింది తదితర భాషలవారు ఉన్నారు. మాట్లాడేవారి మాటకు వినే వారి అవగాహనకు చాలా తేడా ఉంది. అలాగే మనం మాట్లాడేటప్పుడు ఒకే పదాన్ని ఒక సారి ఒక రకంగా, మరోసారి మరోలా చెబుతాం. నేడు ఆంగ్లంపై మోజుతో తేనెకంటే మధురమైన తెలుగు భాషను కించపరుస్తున్నారు. నేడు ఆంగ్లంపై ఉన్న మోజుతో మన పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి కన్న తల్లిలాంటి తెలుగుభాషకు తీరని ద్రోహం చేస్తున్నామనే విషయం గమనంలో పెట్టుకోవాలి. నేడు తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.. - యాచారం

అ ఆ ఇ ఈ

తెలుగు భాష సేవలో జిల్లాలో అనేక మంది కవులు రచయితలున్నారు. కాని నేటి పాలకులు తెలుగు పండితులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణమే. ఇంతెందుకు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తెలుగుపండిట్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయలేకపోతుంది. మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో అధికార భాషకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసుకొని మాతృభాషను కాపాడుకుంటున్నారు. పై రాష్ట్రాలలో మాతృభాషలోనే మాట్లాడాలని నిబంధన ఉంది. మాతృభాషకు అదనంగా 20 మార్కులు అధికంగా వేస్తున్నారు. అంతేకాకుండా తమిళనాడులో పదో తరగతి వరకు మాతృభాషలోనే చదవాలని నిర్బంధం చేశారు. ఈ విషయం తెలంగాణ ప్రభుత్వానికి తెలిసి కూడ పట్టించుకోలేక పోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగు భాషను పకడ్బందీగా అమలు చేస్తామని ఉద్యమ సమయంలో కేసీఆర్ హామీ ఇచ్చి నేడు మాటమార్చుతున్నారని తెలుగు పండిట్‌లు ఆందోళన చెందుతున్నారు.

ప్రపంచీకరణతో కనుమరుగవుతున్న తెలుగు భాష

నేడు ప్రపంచీకరణతో తెలుగుభాష కనుమరుగవుతున్నట్లు పాలకులకు తెలిసినా పట్టించుకోలేకపోతున్నారు. నేడు ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ రకాల లేఖలు ఆంగ్లంలోనే ప్రచురించి పంపుతున్నారు. ఉత్తరప్రత్యుత్తరాలు, సర్క్యులర్లు తెలుగులోనే ఉండేలా చర్యలు తీసుకుంటామని అప్పటి రాష్ట్ర అధికార భాషాపండితుడు గజ్జెలరామచంద్రా రెడ్డి ఇచ్చిన హామీ కూడా నేటికి అమలుకునోచుకోవడం లేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగులోనే ఉండాలనే నిబంధన అమలు చేయాలని ఆయన ఆదేశాన్ని నేటికి పాలకులు పట్టించుకోవడం లేదంటే అధికార భాషపై పాలకులకున్న ప్రేమ అర్థమవుతోంది. విదేశాల్లో ఉన్న వారు మనం ఏదో కోల్పోతున్నామనేబావనతోనే తెలుగో భాషను తెలుగు పండిట్లను నియమించుకొని నేర్చుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో తెలుగుభాష రాని కలెక్టర్లు తెలుగు పండిట్‌లను నియమించుకొని తెలుగురాయడం, మాట్లాడడం నేర్చుకున్నారు.

వీటిని విధిగ నెరవేర్చాలి

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుభాష పరిరక్షణకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి. నేడు ఇంటర్, డిగ్రీ దాక తెలుగు, హిందీ భాషలలో ఏదో ఎంచుకోవాలని ఆప్షన్ ఇవ్వడం మాని డిగ్రీ, పీజీ వరకు తెలుగు బాషను విధిగ అమలు చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని రకాల లేఖలను విధిగ తెలుగులోనే రాయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి. తెలుగు ప్రాదికార సంస్థను ఏర్పాటు చేయాలి. ఇందుకు గాను కొంత బడ్జెట్‌ను కేటాయించాల్సి ఉందది. ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో ఉన్న తెలుగు వారి కోసం ప్రత్యేకంగ తెలుగు విశ్వవిద్యాలయం, తెలుగు అంతర్జాతీయ కేంద్రం ఏర్పాటు చేయాలి. రాష్ట్ర సర్వీసుల నియామకాల్లో తెలుగు మాద్యమం అభ్యర్థులకు 20శాతం మార్కులు అధికంగా కలపాలి. తల్లివేరును వేరు చేస్తే చెట్టు ఎండిపోతుంది. అలాగే అమ్మభాషను నిర్లక్ష్యం చేస్తే జాతి సంస్కృతి అంతరిస్తుందని ప్రముఖ కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి హెచ్చరించినా రాష్ట్ర నాయకులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. తెలుగు భాషకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని చాలా కాలంగా తెలుగుపండిట్లు, కవులు పాలకులను కోరుతున్నా వినిపించుకోవడం లేదు. తెలుగు భాషకు విదేశాల్లో ఆదరణ పెరుగుతుంది. కానీ రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలుగు పుస్తకాలు, సా హిత్యం మరుగున పడుతుంది. సర్కారు, ప్రైవేటు బడులలో తెలుగు బాషను విధిగ బోధించాలనే నిబంధన వి .దించాలని పలువురు తెలుగు పండింట్లు కోరుతున్నారు.



కార్పొరేట్ పాఠశాలల్లో తెలుగు మాట్లాడనీయడం లేదు

మాతృభాషను ప్రేమించడం లేదు. రోజురోజుకు భాషను విస్మరిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగోలోనే ఉండేలా పాలకులు చర్యలు తీసుకోవాలి. కార్పొరేట్ కళాశాలల్లో తెలుగు మాట్లాడడం, చదవడం నేరంగ చూస్తున్నారు.

- వెంకట్ తెలుగు పండిట్, ప్రభుత్వ కళాశాల లెక్చరర్



మాతృభాషను గౌరవించని వారు ద్రోహులే..

కన్నతల్లి లాంటి మాతృభాషను గౌరవించని వారు రాష్ట్ర ద్రోహులే అవుతారు. తెలుగులో మాట్లాడడం, రాయడం నామోషిగా ఫీల్ అవుతుండడం బాధకలుగుతుంది. తల్లి దండ్రులను మమ్మి, డాడి అనడం బాధ కలుగుతుంది. జన్మనిచ్చిన తల్లిని మమ్మి అంటూ చంపుతున్నారు.

- గండుశంకరయ్య, తెలుగుపండిట్, మీర్‌ఖాన్‌పేట

వర్షాకాలం.. జరభద్రం

● దోమలు, ఈగలతో తస్మత్ జాగ్రత్త
● పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం

యాలాల: వర్షాకాలం రోగాలు తెచ్చే కాలం.. పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా చాలా అవసరం. ఇళ్ల చుట్టూ చెత్త చెదారం, మురుగు నీరు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడ చిన్నపాటి నీరు నిలిచినా అక్కడ దోమలు, ఈగలు వాలిపోయి రోగాలు తెచ్చిపెడతాయి. అందుకు ముందు జాగ్రత్తలు తీసుకుని వర్షాకాలంలో రోగాలు రాకుండా చూసుకోవాలి. వర్షాకాలంలో కుట్టే దోమల కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. జ్వరం వచ్చిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం అవసరం. ఈ సీజనల్ వ్యాధులతో పాటు మూడురకాల దోమల బెడద పొంచి ఉంది. దోమ కాటు వేయడం వల్ల ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని యాలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పలు సూచనలు, సహాలు చేశారు.



గ్రామంలో నిచిన మురుగు నీరు

ఫైలేరియా

కూలెక్స్ దోమ కాటువల్ల ఫైలేరియా(బోధకాలు) వ్యాధి వ్యాపిస్తుంది. కూలెక్స్ దోమలు సాధారణంగా ఇంటి చుట్టూ ఉండే మురికి నీటిలో సెప్టిక్ ట్యాంకులున్న ప్రాంతాల లో అధికంగా సంచరిస్తుంటాయి. రక్త పరీక్షతో వ్యాధి ఉందా లేదా అనే విషయం నిర్ధారించుకోవచ్చు. డీఈసీ మందు బిళ్లలను వినియోగించాలి.

మెదడువాపు

(జెఈ) ఇది అర్బో వైరస్ వల్ల కలిగే వ్యాధి. క్యూలెక్స్ దోమ కాటు వల్ల మెదడు వాపు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పందులు, కొంగలలో వ్యాధి కారక వైరస్ ఉంటుంది. రెండు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయసు పిల్లలు ఈవ్యాధి బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఆకస్మికంగా తీవ్ర జ్వరం, అపస్మారక స్థితికి చేరుకోవడం, వాంతులు, ఫిట్స్ వస్తే ఈవ్యాధి లక్షణాలుగా గుర్తించాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స ఉంటుంది.

మలేరియా

మలేరియాను తీవ్రమైన జ్వరంగా గుర్తించవచ్చు.ప్లాస్మోడియం అనే సూక్ష్మజీవి వ్యాధికి కారణం. ఇవి రోగి కాలేయంలో కొన్ని రోజులు వృద్ధి చెంది రక్తంలోని ఎర్ర రక్త కణాలలో ప్రవేశిస్తాయి. రక్తంలో వృద్ధి చెందినప్పుడు మనిషికి జ్వరం వస్తుంది. ఎనాఫిలీస్ జాతికి చెందిన ఆడ దోమ వల్ల వ్యాధి ప్రబలుతుంది. ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. చలి,వణుకుతో కూడిన, రోజువిడిచి రోజు జ్వరం రావడం, తలనొప్పి, ఒంటి నొప్పులు వ్యాధి లక్షణాల.

డెంగ్యూ

ఈడీస్ దోమ కాటు ద్వార ఈ వ్యాధి సోకుతుంది. డెంగ్యూ జ్వరం, డెంగ్యూ హెమరేజ్, డెంగ్యూ షాక్ సిండ్రోమ్ రకాలు గల ఈ వ్యాధి వలన హఠాత్తుగా తీవ్ర జ్వరంతో వాంతులు, నొప్పితో కూడాన కంటి కదలికలు, క ఈళ్ల నొప్పులు వస్తాయి. ఈ వ్యాధికి చికిత్సపై జాప్యం చేయరాదు. వ్యాధి లక్షణాలు కనబడగానే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలి.

చికున్‌గున్యా

ఈడీఎస్ దోమ కాటు వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. చిన్నగా,నల్లగా ఉండే ఈ దోమలు తెల్లని మచ్చలు కలిగి ఉంటాయి. వీటిని టైగర్ దోమలంటారు. ఇవి పగటిపూట కుడతాయి. ఆకస్మత్తుగా తీవ్ర జ్వరం, తలనొప్పి, ఒల్లునొప్పులు, కొద్ది రోజుల పాటు ఉండి మళ్లీ తిరగబడుతుంది. ఈ వ్యాధి ఒకేసారి ఎక్కువ మందికి వ్యాపించే అవకాశాలున్నాయి. దోమ తెరలు వినియోగించడం, నీటి నిలువలు ఉండకుండా చర్యలు తీసుకోవడం, తాగి పడవేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లలో నీరు నిలువ ఉండకుండా చూడడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ఆదర్శం.. ఆ పాఠశాల

● విద్యార్థుల కృషితో అభివృద్ధి చెందుతున్న కాశిరెడ్డిగూడ పాఠశాల

షాద్‌నగర్‌రూరల్: దాతల సహకారం.. విద్యార్థుల కృషి... ఉపాధ్యాయుల ప్రోత్సాహం పచ్చదనంతో పరిఢ విల్లుతూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోన్నది. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల శివారులోని కాశిరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాల. ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు ఉన్న పాఠశాలలో వంద మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో పచ్చదనానికి బాటలు వేయాలని ఏడేళ్ల కింద ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శిరీష ఆలోచన చేశారు. తనాలోచనను ఆచరణలో పెట్టేందుకు తోటి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులతో కమిటీలు వేశారు. పర్యావరణ కమిటీ, పారిశుధ్య కమిటీ, ఆరోగ్య కమిటీ, క్రీడలు తదితర కమిటీలు వేశారు. పర్యావరణ కమిటీని ప్రధాన భాగస్వామిని చేసి మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం పాఠశాల ఆవరణ పచ్చదనంతో నిండిపోయింది. పాఠశాల ఆవరణలో ఇంకుడుగుంత నిర్మాణంతో పాటు చెత్త డంపింగ్ యార్డును కూడా ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాల ఆవరణ వంకాయ, టమాట, చిక్కుడు, పుంటికూర, పాలకూర, బచ్చలి కూరలు పండిస్తున్నారు.



కమిటీ విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు శిరీష

దాతల సహకారంతో..

దాతల సహకారంతో పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. బూర్గుల కేంద్రంగా పనిచేస్తున్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులకు వసతులు కల్పించేందుకు కృషిచేస్తుంది. నర్సరీ నుంచి 3వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం కొనసాగించేందుకు ఇద్దరు వలంటీర్లను నియమించారు. అదనపు తరగతి గది నిర్మాణంతో పాటు తరగతి గదుల్లో బెంచీలు సమకూర్చారు. వంట గది నిర్మాణం, విద్యార్థులకు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ నిర్మించారు. అంగన్‌వాడీ కేంద్రానికి గది నిర్మాణం, కిచెన్ షెడ్ నిర్మించారు. విద్యార్థులు చేతులు శుభ్రపర్చుకునేందుకు నల్లాలను ఏర్పాటు చేశారు. మినరల్ వాటర్ ప్లాంటు ద్వారా శుద్ధమైన తాగునీరు అందిస్తున్నారు. కంప్యూటర్ విద్యను నేర్చుకునేందుకు ఒక కంప్యూటర్‌ను బహుకరించారు.

అరుణోదయ సంస్థ సహకారంతో..

షాద్‌నగర్ కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న వరల్డ్ విజన్ ఇండియా అరుణోదయ సంస్థ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తుంది. పాఠశాల ఆవరణ చుట్టూ గ్రామ పంచాయతీ ఉమ్మడి సౌజన్యంతో పాఠశాలకు ప్రహరీ నిర్మించి, గేటును ఏర్పాటు చేశారు. దీంతో నాటిన ప్రతి మొక్క పెరిగేందుకు అవకాశం కలిగింది. ఇటీవల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ రఘునందన్‌రావు ఉపాధ్యాయులను అభినందించారు.



పాఠశాలలో పెరిగిన బాదం చెట్లు

The new Chairman of Railway Board?

Current Affairs & GK

A. Ravi Prakash Reddy
Senior Faculty



1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
